Prajalakshyam Telugu Daily

# ప్రజాలక్ష్యం

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : గోలి సమ్మిరెడ్డి

సంపుటి: 16 | సంచిక: 326 | కరీంనగర్ | బుధవారం 15 ఏప్రిల్ 2026 | పేజీలు: 12 | వెల: 2.00

## పోలీస్ వాహనం ఢీకొని ఏఎస్ఐ మృతి

### డ్రైవర్ పరార్‌తో అనుమానాలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సంగారెడ్డి, ఏప్రిల్14:మానూర్ మండల కేంద్రంలో ఘోర ప్రమాదం జరిగింది. ఏఎస్ఐ గోవింద్ నాయక్ ప్రమాదవశాత్తూ మృతిచెందారు. పోలీస్ స్టేషన్ ఎదుట నిలుచున్న అతనిపైకి పోలీస్ వాహనమే దూసుకెళ్లింది. ఏఎస్ఐకి తీవ్రగాయాలు అవ్వగా.. తోటి సిబ్బంది హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తీవ్రగాయాలతో చికిత్సపొందుతూ గోవింద్ ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఏఎస్ఐ మరణం పలు అనుమానాలకు

11లో

## అక్రమ గ్రానైట్ దందాపై కొరడా

### రవాణా చేస్తున్న పలు వాహనాల సీజ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్,ఏప్రిల్14 : కరీంనగర్ జిల్లాలో అక్రమ మైనింగ్ పై పోలీసులు కొరడా ఝులిపించారు. అక్రమంగా గ్రానైట్ రవాణ చేస్తున్న పలు వాహనాలను సీజ్ చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా గ్రానైట్ బ్లాక్ దందా చేస్తున్నట్లు గుర్తించారు. అక్రమ గ్రానైట్ రవాణాపై మైనింగ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వస్తున్న ఆరోపణల క్రమంలో తనిఖీలు చేపట్టారు పోలీసులు. కొత్తపల్లి

11లో





# దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండుకళ్ళు

- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,ఏప్రిల్14 :దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు

11లో

### దేశంలో అతిపెద్ద

# ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

- రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం
- రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం
- అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు
- విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఖమ్మం,ఏప్రిల్14 :దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ. 22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్

11లో

### భారత ప్రజాస్వామ్య పటిష్టతకు

# అంబేడ్కర్ కృషి

- ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి
- జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సిద్దిపేట,ఏప్రిల్14 : ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా

11లో



### పదేళ్ల దుర్మార్గ పాలనలో

# లక్షల దోపిడీ

- కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి
- కెటిఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు
- కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పిసిసి చీఫ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఖమ్మం,ఏప్రిల్14 : పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్..

11లో

### అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం

# ఘనత కెసిఆర్‌దే

- గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,ఏప్రిల్14 : బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి సంకెళు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే

11లో



# సమ్మె యోచన విరమించండి

### - మా తలుపులు తెరిచే ఉన్నాయి - ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,ఏప్రిల్14 : ఆర్టీసీ పరిరక్షణ – ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సమస్యలు చెప్పుకోవడానికి తమ తలుపులు తెరిచే ఉన్నాయి.. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనానికి

11లో



### ఇంకా అజ్ఞాతంలో కేవలం

# నలుగురు మావోయిస్టులు


- గణపతి, సంతోష్,రత్నాబాయి, వార్త శేఖర్
- తెలంగాణ పోలీస్ శాఖ వెల్లడి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,ఏప్రిల్14 : తెలంగాణాకి చెందిన నలుగురు మావోయిస్టులు మాత్రమే ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని రాష్ట్ర పోలీస్ శాఖ వెల్లడించింది. కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణ రావు అలియస్ గణపతి, పసునూరి అలియాస్ నరహరి అలియాస్ సంతోష్, స్టేట్ కమిటీ సభ్యులు జడే రత్నాబాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు ఉన్నారని పోలీస్ శాఖ వివరించింది.సాయుధ పోరాటం విరమించి.. జనజీవన స్రవంతిలో కలవాలంటూ ఇప్పటికే మావోయిస్టులకు డీజీపీ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణా ప్రభుత్వ లొంగుబాటుతోపాటు పునరావాస విధానం ద్వారా లభించే ప్రయోజనాలు పొందాలను

11లో



# ఖనిలో అంబేద్కర్ నాలెడ్జి సెంటర్ ఏర్పాటు చేస్తాం

## రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హామీ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్‌సిటి (గోదావరిఖని) ఏప్రిల్ 14 : అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రామగుండం నగరంలో త్వరలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఐ టి , పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో మునిసిపల్ టి జంక్షన్ వద్ద మంగళ వారం నిర్వహించిన అంబేద్కర్ జయంతోత్సవాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ ఐఎఎస్, ఐపిఎస్, గ్రూప్ వన్, టూ, త్రీ, ఫోర్ లాంటి పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి స్థానిక నిరుపేద అభ్యర్థులు వ్యయ ప్రయాసల కోర్చి ఢిల్లీ, హైద్రాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికుడైన సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు నాలెడ్జ్ సెంటర్ తో పాటు అనువైన స్థలాన్ని గుర్తించి అంబేద్కర్ కమ్యూనిటి హాల్ కూడా నిర్మిస్తామని ఇందుకు అవసరమైన నిధులు కూడా సమకూరుస్తామని అన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే బాబా అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయశీ జరగాలని, మహిళల గౌరవం , ఆత్మాభిమానశీ ఇనుమడించాలనే అంబేద్కర్ ఆలోచనా విధానానికి అనుగుణంగా తమ ప్రభుత్వ పథకాల రూపకల్పన జరుగుతున్నదని అన్నారు. రామగుండం నగరంలో దళిత వాడలలో అభివృద్ధి పనులు చేపట్టడానికి ఈ రెండేళ్ల కాలంలో రూ.14 కోట్ల రూపాయలు , సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా బ్యాంక్ లింకేజీ కింద మరో 14 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని వెల్లడించారు. ఇంకా ఎన్ని నిధులైనా వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. పార్టీల కతీతంగా అర్హులశీదరికీ ఇందిరమ్మ ఇండ్లుమంజూరు చేస్తామని అన్నారు. రామగుండం నగర ప్రజలు డైనమిక్ వైబ్రెంట్ అని అభివృద్ధి, సంక్షేమానికి సంబందించి మంచి సూచనలు చేస్తే వాటిని ప్రభుత్వ పరంగా ముందుకు తీసుకెళతామని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశానికి లేని గొప్ప రాజ్యాంగాన్ని మన దేశానికి అందించిన ఘనత డా.బి.ఆర్ అంబేద్కర్ దని అన్నారు.అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ నిరుపేదలకు , మహిళలకు సంక్షేమ ఫలాలు దక్కేలా పని చేస్తున్నామని అన్నారు. రామగుండం నగరంలో ఇప్పటికే 2300 మందికి ప్రయోజనం కలిగేలా రూ 15 కోట్ల రూపాయల సబ్సిడీ రుణాలు మంజూరు చేశామని అన్నారు. మహిళలు నందుకు వస్తే రూ 30లక్షల నుండి రూ 3.00 కోట్ల రూపాయల వరకు కూడా రుణాలు ఇప్పించి స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన ప్రోత్సాహిస్తామని అన్నారు. దళిత వాడల్లో అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. సిమ్స్ వైద్య కళాశాలకు వెళ్ళే దారిలో సింగరేణి అధీనం లో ఉన్న నిరుపయోగ స్థలాన్ని అంబేద్కర్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ పార్కులో రెండు అంతస్థులపైన 20 అడుగుల ఎత్తు లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. రెండతస్థుల భవనాన్ని నాలెడ్జ్ సెంటర్ గా వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఎన్ టి పి సి స్వాధీనం లో ఉన్న ఖాజిపల్లి లోని 16 ఎకరాల స్థలం అప్పగిస్తే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కు శాశ్వత భవనం నిర్మిస్తామని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను నిరంతరం కొనసాగిద్దామని పిలుపు నిచ్చారు. సభాధ్యక్షులు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గతంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నామ మాత్రంగా నిర్వహించే వారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. కేవలం ఒక వ్యక్తిగా కాకుండా, కోట్లాది మంది ప్రజల ఆశలకు, ఆశయాలకు ప్రతిరూపంగా నిలిచిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అని అన్నారు. ఎన్నో బిజీ కార్యక్రమలున్నప్పటికీ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు అత్యంత ప్రాధాన్యమిస్తూ రామగుండం నగరంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నశీదుకు కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం నగరం పై శ్రీధర్ బాబుకు అభిమానం ఎక్కువని అన్నారు. రామగుండం నగర అభివృద్ధికి ఏమీ అడిగినా కాదనకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి మంజూరు చేయిస్తారని అన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ మహిళలు ఎవరిపై ఆధార పడకుండా తమ కాళ్ళ మీద తాము నిలదొక్కుకోవాలని రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ అవకాశం కల్పించారని అన్నారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన సదవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు, పేదలు పైకెదగాలని అన్నారు. కాగా ఈ సంధర్భంగా భారత రాజ్యాంగం లోని ముఖ్య లక్షణాలను పేర్కొంటూ మాజీ బిసి కమిషన్ ఛైర్మన్ బి.సి.రాములు రూపొందించిన పుస్తకాన్ని సభికులకు రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. అంబేద్కర్ ప్రజలకు కల్పించిన హక్కులు, భాద్యతలు రాజ్యాంగం గొప్పతనం ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలనే తలంపుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, కమిషనర్ అరుణ శ్రీ తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా సభికులందరికీ భోజన ఏర్పాట్లు చేశారు. మేయర్, కమిషనర్ స్వయంగా వడ్డించే కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో చేసిన ఘనమైన ఏర్పాట్లను, భారత రాజ్యాంగం ముఖ్య లక్షణాల పుస్తకాన్ని పంపిణీ చేయాలనే ఆలోచనను మంత్రి, ఎమ్మెల్యే అభినందించారు. మంచి కార్యక్రమంగా అభివర్ణించారు. ఇదిలా ఉండగా పోలీస్ శాఖ ఆద్వర్యంలో సభా ప్రాంగణంలో అరైవ్– అలైవ్ కార్యక్రమంలో భాగంగా రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ప్రతిజ్ఞ చేయించారు. అంబేద్కర్‌పై తెలంగాణ కళాజాతాల బృందం ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్యతో పాటు పలువురు కార్పొరేటర్లు, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఎసిపి ఎం.రమేష్, సిఐ ఇంద్రసేనా రెడ్డి, సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్‌తో పాటు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు కాశీపెల్లి సతీష్, మైస రాజేష్, న్యాతరి రాయమల్లు, కొంకటి లక్ష్మణ్, పోషశీ, వివిధ పార్టీల నాయకులు, మెప్మా ఆర్పిలు, అంగన్ వాడీ కార్యకర్తలు, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది, దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో స్తంభించిన పాలన



- పనిచేయటానికి జంకుతున్న అధికారులు
- ఎవరైనా ఎదురు మాట్లాడితే నరికేస్తా అంటున్న ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ బెదిరింపులతో
- కమిషనర్, ఎమ్మార్వో పనిచేయడం లేదు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- ప్రజలు గెలిపిస్తే నరకడానికెనా ఎమ్మెల్యే ఉన్నది
- రామగుండం ప్రజలు ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాలి
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, ఏప్రిల్ 14 : రోమ్ నగరం తగలబడి పోతున్నప్పుడు ఆ నగరం చక్రవర్తి పిడేలు వాయించినట్లుగా రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ పాలన లో ప్రజలు బాధపడుతున్నారని,చిరు వ్యాపారులు దుకాణాల కూల్చివేతలతో బాధపడుతుంటే ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని రామగుండం మాజీ ఎమ్మెల్యే బి ఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు.మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రామగుండం ఎమ్మెల్యే సోమవారం మంథనిలో జరిగిన శ్రీపాద విగ్రహావిష్కరణ సభలో ఎవరు ఎదిరించి మాట్లాడిన విమర్శించిన ఇద్దరు మంత్రులు నేను తలుచుకుంటే అడ్డంగా నరికేస్తాం తలలు తీసేస్తామంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే నరికేస్తానంటూ మాట్లాడడం ఇదా ప్రజాస్వామ్యం? రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కండలు తిరిగిన మక్కాన్ సింగ్ ఎవరు ప్రశ్నించిన కింద పడేసి తొక్కుతాడు అని సీఎం ప్రేరేపించినట్టు మాట్లాడిన సీఎం మద్దతుతోనే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎదురు మాట్లాడిన ఎదిరించిన నరికేస్తాను చంపేస్తాం అంటూ మాట్లాడడం జరిగిందన్నారు.ఈయనను గెలిపించిన ప్రజలను ఎదురు ప్రశ్నిస్తే ప్రతిపక్షాల వారిని చంపేస్తాడు అంటూ ప్రశ్నించారు చందర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అఘాయిత్యాలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే మక్కాన్ కు బుద్ధి చెప్పి తగిన శాస్తి చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో కమిషనర్ లేక రెండు నెలల నుండి పనులు కావడంలేదని రామగుండం తాహసిల్దార్ కార్యాలయానికి తాళం వేసి కుల నివాస ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం విద్యార్థులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ ఎమ్మెల్యే పాలన ఈ విధంగా ఉందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బట్టల వ్యాపారి షాపు అన్ని అనుమతులతో నెలకొల్పితే వారితో సంప్రదింపులు జరపక అర్ధరాత్రి పూట కూల్చివేతలు చేయడం ఎమ్మెల్యే వ్యవహరించే విధానం అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు.





# అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

## - విద్యతోనే సామాజిక మార్పు - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, ఏప్రిల్ 14: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని చొప్పదండి ఎమ్మెల్యే, జయంతి ఉత్సవాల కమిటీ ఛైర్మన్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే సహా కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. అంబేద్కర్ చిన్నతనం నుంచి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని..ఖండాలు, సముద్రాలు దాటి ఉన్నత విద్య అభ్యసించారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే మేధావిగా పేరుగాంచారన్నారు. సుమారు 30 డిగ్రీలు పూర్తి చేసిన అంబేద్కర్.. నా సేవలు నా దేశానికే ఉపయోగపడాలనే ఉద్దేశంతో భారతదేశానికి వచ్చి సేవలందించారన్నారు. విదేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి..అన్ని వర్గాలకు మేలు చేసేలా భారతదేశ రాజ్యాంగం రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని వివరించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తు చేశారు. పిల్లలను కూడా అంబేద్కర్ మాదిరి ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు పెద్దపీట వేస్తూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి సాధ్యంకాని ఎస్సీ వర్గీకరణ చేసిందన్నారు. కేబినెట్లో నలుగురు దళిత మంత్రులు ఉన్నారని.. స్పీకర్, డిప్యూటీ సీఎంగా దళితులే ఉన్నారని.. కరీంనగర్ జిల్లాలో ముగ్గురం దళిత ఎమ్మెల్యేలం ఉన్నామని.. తమను సంప్రదిస్తే అండగా ఉంటామని పేర్కొన్నారు. కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా మనం పనిచేయాలని సూచించారు. వ్యక్తిగత ఎదుగుదల కంటే సామాజిక ప్రయోజనాలే గొప్ప అని చాటిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. మనం అనుభవిస్తున్న రాజ్యాంగ ఫలాలకు అంబేద్కర్ కృషే కారణమన్నారు. ప్రజలు , సంఘాల నాయకులు ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని.. క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అంబేద్కర్ జీవిత చరిత్ర చదవాలని యువతకు సూచించారు. సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పిన మాటలు నిరంతరం గుర్తుంచుకోవాలన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే మనం ఈ స్థాయికి చేరుకున్నామని పేర్కొన్నారు. తాను ప్రభుత్వ విద్యాసంస్థల్లో, స్కాలర్‌షిప్ తో చదివి ఈ స్థాయికి చేరినట్లు సీపీ గుర్తు చేసుకున్నారు. జ్ఞానం, చదువే అన్ని సమస్యలకు పరిష్కారమని బలంగా నమ్మిన అంబేద్కర్ ఆ రోజుల్లోనే లండన్ వెళ్లి ఉన్నత చదువులు చదివారని వివరించారు. ఆయన చదివిన చదువుకు ఎంతో సంపాదించే వారని.. కానీ దేశం కోసం తన జీవితం త్యాగం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. సుమారు 50 వేల పుస్తకాలు ఉన్న అతని ఇంటిని దేశంలోనే పెద్ద ప్రైవేట్ లైబ్రరీగా చెప్పుకుంటారని అన్నారు. కేంద్ర న్యాయ, కార్మిక మంత్రిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో మనం ఎడ్యుకేషన్ పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. బలహీన వర్గాల అభివృద్ధికి, సామాజిక సమస్యల పరిష్కారానికి చదువే మూలమని అన్నారు. అంబేద్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని సూచించారు. సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని.. ఆయన ఆలోచనలను మనం ఆచరించి చూపాలని పిలుపునిచ్చారు. ఆనవాయితీ ప్రకారం భీమ్ యాత్రను ప్రారంభించారు. ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, ఆర్డీఓ మహేశ్వర్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# కొండంత పని చేస్తున్నాం... గడప గడపకూ చెప్పండి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఖమ్మం, ఏప్రిల్ 14: "గత పాలకులు గోరంత చేసి కొండంతగా చెప్పుకున్నారు..కానీ మన ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేస్తున్నా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వెనుకబడి ఉన్నాం. కార్యకర్తలు నడుం బిగించి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ చేర్చాలి" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా, నగర కాంగ్రెస్ నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కార్యకర్తల ప్రభుత్వమే కొనసాగుతోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. కార్యకర్తల కృషి, పోరాట ఫలితంగానే పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఆ బాధ్యతను గుర్తుంచుకొని ప్రతి ఒక్కరూ ప్రజల మధ్య పనిచేయాలని సూచించారు. ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పిస్తూ, పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన వారు అధికారం కోల్పోవడాన్ని జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. వారి మాయమాటలను ప్రజలు నమ్మరని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడప గడపకూ చేర్చగలిగితే కాంగ్రెస్ విజయ పరంపరను ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా, నగర కాంగ్రెస్ నూతన కార్యవర్గ సభ్యులు ఉత్సాహంగా బాధ్యతలు స్వీకరించారు. డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# కల్లూరులో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్

## శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సత్తుపల్లి, ఏప్రిల్ 14 : ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి మంగళవారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కల్లూరు మండలంలోని ఈ పాఠశాల నిర్మాణం సుమారు రూ.200 కోట్ల వ్యయంతో చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్, సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల ఛైర్మన్లు, మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ, పాఠశాల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్, సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా పేద ప్రజల అభివృద్ధిలో రాజీ పడకుండా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కాగితాలకే పరిమితం కాకుండా చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు కల్లూరును నియోజకవర్గంగా చేయడం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదని, రీఆర్గనైజేషన్ ప్రక్రియ కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందని వివరించారు. రోడ్డు పనుల విషయంలో ఎవరూ నిరుత్సాహపడవద్దని, భూమి ఇచ్చిన వారికి ప్రత్యామ్నాయంగా మరోచోట భూమి ఇవ్వడం జరుగుతుందని, ఆ బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. రోడ్డు పనులను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేయడానికి అందరూ సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాలక్ష్యం

సంపాదకీయం

# యుద్ధోన్మాది మత్తు దిగితేనే ప్రపంచ శాంతి !

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమెన్ నవిత న్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డా యి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లా డడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థి తులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడి యా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించక పోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనా ర్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉ ంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా-ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లు గానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్దరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభం ముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపం చం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. హోర్ముజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. హోర్ముజ్‌లో నౌకల రాకపోకలు గణనీయ స్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు. యుద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవం బర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. హోర్ముజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్ముజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ దోబూచులాట ఆగాలి. చమురు దేశాలు స్వేచ్ఛగా వాణిజ్యం చేసుకునే స్థితి రావాలి. అప్పుడే ప్రపంచంలో శాంతి వస్తుంది. ట్రంప్ కూడా మూర్ఖంగా ముందుకు వెళ్లకుండా ప్రపంచశాంతికి కట్టుబడి ఉండాలి.

# సంప్రదాయ కళలను సజీవంగా ఉంచాలి

## ఏప్రిల్ 15...ప్రపంచ కళా దినోత్సవం



రామకిష్టయ్య సంగన భట్ల
9440595494

ప్రపంచ వ్యాప్తంగా కళలను, కళాకారులను గౌరవించడానికి, ప్రజ ల్లో కళల పట్ల అవగాహన పెంపొం దించడానికి ప్రతి ఏటా ఏప్రిల్ 15వ తేదీన ప్రపంచ కళా దినోత్సవం జరుపు కుంటారు. యునెస్కోకు అనుబంధం గా ఉన్న అంతర్జాతీయ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ 2012లో ఈ దినోత్స వాన్ని ప్రారంభించింది. ఈ తేదీ ఎంపి కకు ఓ ప్రత్యేకత ఉంది. ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త, కళాకారుడు, ఆవిష్కర్త అయిన లియనార్డో డావించీ జన్మ దినం ఇదే. కళ అనేది మానవుడి అంతఃప్రేరణకు ప్రతిరూపం. భావోద్వేగాలను, ఆలోచనలను, విశ్వదృష్టిని వ్యక్తీకరించడానికి ఇది ఓ అద్భుతమైన మాధ్యమం. ప్రతి చలనానికి, ప్రతి సాంస్కృతిక వికాసానికి కళలు మూల స్థంభాలుగా నిలుస్తాయి. చిత్రలేఖనం, కవిత్వం, శిల్పకళ, సంగీతం, నాట్యం, నాటకాలు, సినిమాలు, సాహిత్యం వంటి అనేక రూపాల్లో కళ మన జీవితంలో చొప్పించబడి ఉంది.

ఈ దినోత్సవాన్ని జరపడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కళాకారుల కృషిని గుర్తించడం, ప్రజల్లో కళల పట్ల గౌరవాన్ని పెంపొందించడం, యువతలో సృజనాత్మకతను ఉత్తేజితం చేయడం లక్ష్యాలుగా ఉన్నాయి. కళలు శాంతి, సహనాన్ని, సామరస్యాన్ని పెంపొందించగలవని సందేశాన్ని ఈ సందర్భంగా ప్రపంచానికి అందిస్తున్నారు.

ఈ సందర్భంగా వివిధ దేశాల్లో కళా ప్రదర్శనలు, సదస్సులు, వర్క్‌షాప్‌లు, లైవ్ ఆర్ట్ డెమోస్, స్కూల్ కళా పోటీలు, పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్టులు నిర్వహించ బడతాయి. ఈ కార్యకమాల ద్వారా కళను సాధారణ ప్రజలకి చేరువ చేస్తారు. అంతేకాక, సామాజిక సమస్యలపై కళల ద్వారా చర్చ జరగడం ద్వారా కళల సామాజిక బాధ్యతను కూడా చాటుతారు.

భారతదేశం కళలకు అనాదిగా కాణాచి. ఇక్కడి ప్రతి రాష్ట్రానికి, ప్రతి ప్రాంతానికి ప్రత్యేక కళా సంప్రదాయాలు ఉన్నాయి. భరత నాట్యం, కథక్, కూచిపూడి, మోహినియాటం వంటి నాట్యకళలు, మధుబనీ, కలమ్కారి, వార్లీ, చిరియల్ చిత్ర కళలు; అజంతా... ఎలోరా లాంటి శిల్పకళా ధృశ్యాలు... ఇవన్నీ భారత సాంస్కృతిక సంపదకు నిదర్శనాలు. ఇటువంటి రోజుల్లో మన సంప్రదాయ కళలను సజీవంగా ఉంచడం అత్యవసరం.

డిజిటల్ యుగంలో కొత్త కళా రూపాలు వెలుగులోకి వస్తున్నాయి. డిజిటల్ పెయింటింగ్స్, 3డి ఆర్ట్, వీడియో ఆర్ట్, కంఫెపోరరీ డాన్స్ వంటి రూపాల్లో నేటి యువత కళలను వ్యక్తీకరి స్తున్నారు. సోషల్ మీడియా వేదికగా వారి ప్రతిభ ప్రపంచం దృష్టికి వస్తోంది. అయితే, ఆధునికతను అంగీకరిస్తూనే సంప్రదాయ కళలను గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉంది. సంక్షిప్తంగా చెప్పాలంటే, ప్రపంచ కళా దినోత్సవం ఒక అవకాశం... మనలోని సృజనా త్మకతను




పునరావిష్కరించుకునే, కళల పట్ల గౌరవాన్ని వ్యక్తీకరించే, కళల ద్వారా మానవత్వాన్ని వృద్ధి చేసే అవకాశం. ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో కళను అనుభవించాలి, కళాకా రులను ప్రోత్సహించాలి. అదే ఈ దినోత్సవానికి నిగూఢమైన అర్థం.

**వ్యాసకర్త : సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్.**





# భారత రాజ్యాంగ సృష్టికర్త డా.బి.ఆర్.అంబేద్కర్

### - ఆశయ సాధనకు సమిష్టిగా కృషి చేద్దాం - జిల్లా కలెక్టర్ కె.హరిత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, ఏప్రిల్ 14 : అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడం, దేశంలోని అన్ని వర్గాల వారికి ఆర్థిక, సామాజిక, న్యాయ, రాజకీయ రంగాలలో సమన్యాయం జరగాలని ఆకాంక్షించిన ప్రపంచ మేధావి డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కెహరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల శాసనసభ్యులు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్డే అనిల్, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మెంగ్రె, వైస్ చైర్ పర్సన్ ఎండి.అహ్మద్, కుల సంఘాల ప్రతినిధులు, అంబేద్కర్ సేవా సంఘం, లుంబిని దీక్ష సేవా సభ్యులతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డా. బి.ఆర్. అంబేద్కర్ సమాజంలోని అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యకు ప్రాధాన్యతనిచ్చారని, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని, యువత దేశాభివృద్ధిపై దృష్టి సారించాలని తెలిపారు. సిర్పూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక్క భారతదేశానికి మాత్రమే గొప్ప కాదని, ఈరోజు ప్రపంచ దేశాలు అంబేద్కర్ ఆలోచనలపై దృష్టి సారిస్తున్నాయని, అంతటి మేధావి భారత దేశ పౌరుడు కావడం గర్వంగా ఉందని తెలిపారు. యువత విద్యపై దృష్టి పెట్టి ఉన్నత రంగాలలో రాణించాలని, అప్పుడే అంబేద్కర్ కు ఘనమైన నివాళి అని తెలిపారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ రచయిత మాత్రమే కాదని, సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ, అంటరానితనం నిర్మూలన, సోదర భావం, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయుడని, అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రలపై నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతి అందజేశారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి అశోక్, జిల్లా అధికారులు, నాయకులు సుగుణక్క, శ్యామ్ నాయక్, కుల సంఘాల ప్రతినిధులు దుర్గం తుకారాం, అశోక్, కేశవరావు, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు ప్రశాంత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దేశ నిర్మాణంలో కీలక పాత్ర మరువలేనిది

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఖానాపూర్, ఏప్రిల్ 14 : నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఏమైపోయే వాళ్ళమో అంబేద్కర్ లేకుంటే అనే పాట ను ప్రతి ఒక్కరూ స్టేటస్ గా పెట్టుకొని అంబేద్కర్ పై వారికి ఉన్న అభిమానమును చాటినారు. పాత బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ సేవలను కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘసంస్కర్త, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. అంటరానితనం, కుల వివక్షపై జీవితాంతం పోరాటం చేసినాడని అన్నారు. స్వాతంత్ర భారత దేశపు మొదటి న్యాయశాఖ మంత్రిగా సేవలందించారని, ఆయన సేవలు దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాయని అన్నారు. అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని, ప్రపంచ మేధావి అని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు గుడిమందుల శ్రీహరి, మునుగూరి శ్రీహరి, మాజీ వార్డ్ మెంబర్ సంతోష్, మేస సతీష్, బాణావత్ గోవింద్, రాస మల్ల అశోక్, బత్తుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.







# డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనతో దేశాభివృద్ధి సాధ్యం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల, ఏప్రిల్ 14 : రాజ్యాంగ నిర్మాత, సమానత్వ సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన తో దేశాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ 175 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐ.బి చౌరస్తాలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, వివిధ బి. సి. సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, ఇన్చార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, వివిధ బిసి సంఘాల నాయకులతో కలిసి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు సదా స్మరణీయమని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించడమే కాకుండా సమాజంలో సమానత్వం, మహిళల అభివృద్ధి, కుల, మత, వర్ణ, వర్గ ప్రాంత విభేదాలు లేకుండా దేశ పౌరులుగా అందరూ సమానమైన అని తెలుపుతూ రాజ్యాంగ రచన చేశారని, విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆనాటి సమాజంలోని అసమానతలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి, సమాన అవకాశాల కోసం రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. మన దేశ రాజ్యాంగం వివిధ దేశాల రాజ్యాంగాల ప్రేరణతో రూపొందించబడిందని, తద్వారా నేడు దేశ పరిపాలన సులభతరమైందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో రాజ్యాంగం అందరికీ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు రాజ్యాంగం ప్రకారమే జరుగుతోందని, ప్రతి ఒక్కరికీ చదువుకునే హక్కు, స్వేచ్ఛగా జీవించే హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించబడిందని తెలిపారు.డి సి పి మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వ మానవతావాది అని, అందరివాడని తెలిపారు. తాను ఎదుర్కొన్న కష్టాలు మరెవ్వరూ అనుభవించకూడదనే సంకల్పంతో సమానత్వానికి పునాది వేశారని తెలిపారు. మహిళలకు అవకాశాలు కల్పించడం, కార్మికులకు 8 గంటల పని విధానం అమలు, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం వంటి కీలక సంస్కరణలకు కృషి చేశారని అన్నారు.అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బీర్పూర్ శ్రీనివాస్ రచించి, మామిళ్ళ లచ్చన్న ఆలపించిన గీతాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ గొప్పతనాన్ని ప్రతిబింబిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,పాటలు, నాటకాలు అందరినీ అలరించాయి. కులాంతర వివాహాలు చేసుకున్నజంటలకు ప్రోత్సాహకాలు అందజేశారు.అంతకుముందు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద మంచిర్యాల పట్టణంలోని ఐ. బి. చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, బి.సి. సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


# దేశం గర్వించదగ్గ మేధావి అంబేడ్కర్

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిర్మల్, ఏప్రిల్ 14 : నిర్మల్‌లో జరిగినటువంటి భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సమీపం లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పంచ శీల జెండాను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు వివక్షకు గురవుతున్న కాలంలో, సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఆయన అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు. చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొని, ఉన్నత విద్యను అభ్యసించి, దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని ప్రశంసించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం జయంతి వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కలెక్టర్ అధికారులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, శ్రీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి దయానంద్, సీపీఓ జీవరత్నం, డి ఈ ఓ భోజన్న, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదాల నివారణకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

## - ట్రాఫిక్ నియమాలపై అవగాహనతోనే ప్రాణ రక్షణ

## - డీజీపీ శివధర్ రెడ్డి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిర్మల్, ఏప్రిల్ 14 : నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిళలతో కలిసి పాల్గొన్నారు. డీజీపీకి గుస్సాడీ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని హెచ్చరించారు. రాష్ట్రంలో అధిక శాతం మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లనే జరుగుతున్నాయని, ఇది ఆందోళనకరమని అన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేసి, అవగాహన పెంపొందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో అన్ని గ్రామాల్లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. వారోత్సవాలకే పరిమితం కాకుండా ఎల్లప్పుడూ రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని సూచించారు.

ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, గ్రామస్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవడమే కాకుండా, ఇతరులకు కూడా తెలియజేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, జీవితం అమూల్యమని దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సురక్షితంగా ఇళ్లకు చేరుకోవడమే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రత వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి డీజీపీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, సాయికిరణ్, డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, ఎంవిఐ మహేందర్, సర్పంచ్ వనజ, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీ -1లో అంబేద్కర్ జయంతి వేడుకలు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, ఏప్రిల్ 14 : డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను మంగళవారం అర్జీ వన్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హాఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్జీ వన్ హాజిఎం లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అర్జీ వన్ కార్యదర్శి రంగు శ్రీనువాస్, యస్.సి, యస్.టి ఎంప్లాయిస్ వేల్ఫేర్ అసోషియోషన్స్ నాయకులు హాహాజరయి గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి జిఎం కార్యాలయం వరకు కళాకారులతో డిజె తో భారి ర్యాలి నిర్వహించారు. అనంతరం జియం కార్యలయ ఆవరణలో గల డా. బి.ఆర్. అంబేద్కర్ హావిగ్రహానికి ముఖ్య అతిథులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘం సభ్యులు, ఉద్యోగ్యులు వివిధ శాఖల ఉన్నతాధికారులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభావేదిక వద్ద జిఎం, ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ బి.ఆర్ అంబేద్కర్ తన జీవిత ఆశయ సాధనలో చిన్నప్పటి నుండి ఎంతో వివక్షకు గురయి అంగ్లేయుల పాలనలో ఉన్నత విద్యను అభ్యసించి మన బావితరాల భవిష్యత్తు కొరకు తిరుగులేని భారత రాజ్యంగాన్ని రచించి ప్రపంచ దేశాలకే ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు. భారత దేశంలోని వివిధ మతాలు, వర్గాలు, కుల వ్యవస్థలు చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా దేశ ప్రజలందరు సమైక్యంగా, ఐఖ్యతతో ఉండి దేశానికి, రాష్ట్రానికి, సింగరేణి సంస్థకు అదర్శంగా ఉండాలన్నారు. ఎన్నో సంవత్సరములుగా అణగారిన వర్గాలకు అశజ్యోతీగా రాజ్యంగాన్ని వ్రాసి దానిని అమలు చేసిన గొప్ప మహానీయుడని ప్రపంచ దేశాలు వారిని స్ఫూర్తిగా తీసుకొనుచున్నవని తెలిపారు. హాఈ కార్యక్రమంలో ఆర్జీ రీజియన్ క్వాలిటి జియం సుజోయ్ మజుందర్, ఎస్వో టూ జిఎం కె. చంద్ర శేఖర్, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, సీఎంఓఏ ఐ కోలా మల్లేష్,దొంత వెంకటేశ్వర్లు, హాడాక్టర్ కారమ్ పద్మ, చిలుక శ్రీనివాస్, జనగామ నర్సయ్య, ఆరెపల్లి హరీష్, జైపాల్ జాదవ్, హాబానోత్ ప్రవీణ్, సీనియర్ పి.ఓ హనుమంత రావు, పెద్ద ఎత్తున ఉద్యోగులు హాఅసోసియేషన్ సభ్యులు హాపాల్గోన్నారు

# రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కీలకం

## - రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సంగారెడ్డి, ఏప్రిల్ 14 : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కంది మండల కేంద్రంలోని ఐఐటీ ప్రాంగణంలో రవాణా శాఖ మరియు రోడ్లు ఠ భవనాల (=ఠదీ) శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్-అలైవ్" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలోని 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 13 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని ఆయన అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఒక కుటుంబాన్ని పూర్తిగా దెబ్బతీస్తాయని, భవిష్యత్తును చీకటిలో నెట్టేస్తాయని పేర్కొంటూ, చిన్నప్పటి నుంచే రోడ్డు భద్రతను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి తక్షణ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రమాదాల్లో గాయపడిన వారికి సాయం చేసే వారికి ప్రోత్సాహకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా "అరైవ్-అలైవ్", "రహ-వీర్" మరియు రోడ్డు భద్రత నిబంధనలకు సంబంధించిన పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞను ఎంపీ రఘునందన్ రావు అందరితో చేయించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, టీజీఎస్‌ఆర్టీసీ కమిషనర్ ఇల్లంబర్తి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐఐటీ డైరెక్టర్ మూర్తి, అదనపు కలెక్టర్ పాండు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వెంకటరమణ, పోలీస్ మరియు రవాణా శాఖ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# మద్యం, సెల్ ఫోన్, అతివేగంతోనే ప్రమాదాలు

## పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, ఏప్రిల్ 14 : మద్యం,సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడుపవద్దని పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని మల్లంపేటలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అర్రేవ్ అలీవ్" కార్యక్రమం నిర్వహించి ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన దారులు హెల్మెట్ ధరించి వాహనం నడపడం వల్ల ప్రాణాలకు రక్షణ కవచంల ఉంటుం దని అందువల్ల ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తోపాటు, కారు సీటు బెల్టు ధరించాల న్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటుబెల్టు ఉపయోగించకపోవడంవల్లజరుగుతున్నాయన్నారు. రోడ్డు భద్రత అనేది కేవలంపోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి వాహనదారుడు ప్రతి పౌరుడు బాధ్యతగావ్యవహరించినప్పుడే ప్రమాదాలనుగణనీయంగా తగ్గించవచ్చన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తిచేశారు. వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు రాంగ్ రూట్లో నడపకూడదని తెలియజేశారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్లను ఉప యోగించొద్దని, సెల్ ఫోన్‌లో ఇతరులతో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుట్టి పద్మా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి ,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పోలీసులు ఉన్నారు.






# రహదారి నిబంధనలను పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి : జిల్లా కలెక్టర్ కె.హరిత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, ఏప్రిల్ 14 : రహదారి భద్రతా నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అరైవ్ అలైవ్ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్ పర్సన్ ఎండి. అహ్మద్, జిల్లా రవాణా అధికారి రామచందర్ లతో కలిసి హాజరై డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల ప్రకారం ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ప్రజలు చైతన్యవంతులైతే రోడ్డు భద్రత సాధ్యమని తెలిపారు. జిల్లాలో ప్రతి వాహనదారుడు రహదారి నిబంధనలను పాటించి రహదారి ప్రమాదాలు జరగకుండా సహకరించాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని కారణంగా అనేక ప్రమాదాలు జరిగి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్, కార్ లో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, అతివేగంగా వాహనాలు నడపడం, రాంగ్ రూట్ లో వెళ్లడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం ప్రమాదానికి కారణాలు అవుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపడం అతి ప్రమాదమని తెలిపారు. రహదారి ప్రమాదం జరిగినట్లయితే క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకోవాలని, ప్రాణదాతలుగా నిలవాలని తెలిపారు. గోల్డెన్ అవర్ లో వారిని ఆసుపత్రికి తరలిస్తే రహవీర్ పథకం ద్వారా 25 వేల రూపాయల నగదు పురస్కారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి సూత్రాలను పాటించాలని, సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని తెలిపారు. రహదారి నిబంధనలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించకుండా ప్రమాదాలు జరిగితే తలకు అయ్యే బలమైన గాయాలను వాటర్ మిలన్ లో ట్రయల్ చేసి ప్రదర్శించారు. అనంతరం రహదారి భద్రతపై అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఏకగ్రీవంగా సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

## - అధ్యక్షునిగా వజ్జే వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఐతగాని రాంబాబు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సూర్యాపేట, ఏప్రిల్ 14: సూర్యాపేట జిల్లా కేంద్ర ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పలువురు మీడియా ప్రతినిధుల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు బొజ్జ ఎడ్వర్డ్, బుక్క రాంబాబు, ఊటుకూరి రవీందర్, గుణగంటి సురేష్‌లు మాట్లాడుతూ మెజారిటీ ప్రతినిధుల అభిప్రాయాల మేరకు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ధ్యక్షుడిగా వజ్జే వీరయ్య (మన తెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా ఐతగాని రాంబాబు (10 టివి), కోశాధికారిగా తల్లాడ చందన్ (జె న్యూస్ ఎడిటర్)లను ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ పూర్తి స్థాయి కమిటీని బుధవారం ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ పాత్రికేయులు మిక్కిలినేని శ్రీనివాస్ రావు, షేక్ జహంగీర్, చల్లా చంద్రశేఖర్, రాపర్తి మహేష్, చెవగాని నరేందర్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పివిటిజిల సమగ్ర సర్వే సక్రమంగా చేపట్టాలి

## గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ రమాదేవి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, ఏప్రిల్ 14 : గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన జాతీయ ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకం ద్వారా గిరిజనులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందించుటకు కేంద్ర ప్రభుత్వం ఆదిమ గిరిజనుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని గిరిజన సంక్షేమ శాఖా డిప్యూటీ డైరెక్టర్ ఆర్ రమాదేవి అన్నారు. మంగళవారం కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని ఆశ్రమ పాఠశాల బాలికల లో శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ ఆర్ రమాదేవి మాట్లాడుతూ గ్రామస్తాయి ఆది కర్మ యోగి అభియాన్ శిక్షణ కార్యక్రమం పీఎం జన్ మన్ కార్యక్రమం లో భాగంగా గ్రామస్థుల సమస్యల పైనా వివరంగా సమాచారం సేకరరించి కార్యక్రమం విజయవంతం చేయాలనీ ధర్తి అభా భగవాన్ బిర్స ముండా స్ఫూర్తితో కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లోని గిరిజన, అదిమగిరిజన గ్రామాల్లో అభివృద్ధి కోసం ఈ పథకాలు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గిరిజనులుకు ఆధార్ కార్డు ఆయుష్మాన్ భారత్ కార్డ్ . అన్ని రకాల మౌళిక సదుపాయాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రజల కు వారికి దగ్గర్లోనే ఆధార్ క్యాంప్ ను పెట్టి గిరిజన ప్రజలకు పీఎం జన్ మన్ కార్యక్రమం లో భాగంగా ఆధార్ కార్డ్ ఆయుష్మాన్ ఆరోగ్య కార్డ్ కులం ధ్రువీకరణ పత్రం కిసాన్ క్రెడిట్ కార్డ్,జన్ ధన్ అకౌంట్. తదితర లాభాలు చేకూర్చాడానికి అన్ని సౌకర్యాలు తో క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ పథకం కింద ఎంపికైన హాబిటేషన్లలో మౌలిక వసతులు సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు చేయనున్నట్లు తెలిపారు. ఆదివాసి గిరిజన హాబిడేషన్లకు ఆయా సంబంధిత శాఖ ద్వారా వైద్య ,విద్య , విద్యుత్తు గృహ వసతి,రక్షిత మంచినీరు, రహదారి, మొబైల్ వైద్య సదుపాయాల తోపాటు జనాభా నిష్పత్తి ప్రకారం ఆయా హాబిటేషన్లలో సమీకృత భవనం నిర్మించి వైద్య విద్య అంగన్వాడి మహిళా శిశు సంక్షేమ, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం అమలుపరచుటకు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. ఈ హాబిటేషన్లలో సంక్షేమ పథకాలతో పాటు మొబైల్ కనెక్టివిటీ తదితర సంక్షేమ అభివృద్ధి పథకాలు జిల్లా కలెక్టర్ఆధ్వర్యంలో అమలు పరచుటకు శ్రీకారం చుట్టినట్టు ఏసీఎంఓ పూర్కా ఉద్దవ్ వివరించారు. ఈ కార్యక్రమం లో జిసిడి ఓ కొట్నాక శకుంతల, ఎస్ సిఆర్ పి రాథోడ్ రవీందర్, స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్, ఈశ్వర్ రెడ్డి, సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ రాథోడ్ ప్రవీణ్ కుమార్ ,జిల్లా కో ఆర్డినేటర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



# టీఎన్జీఓ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఘన సన్మానం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 14 : రెండోసారి తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన మారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎస్.ఎం. హుస్సేనీ ముజీభ్ లను మహబూబాబాద్ జిల్లా టీఎన్జీఓ యూనియన్ అధ్యక్షులు, జిల్లా జీూజ చైర్మన్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల వివిధ సమస్యలు, పిఆర్‌సి, పెండింగ్ బిల్లులపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ సిహెచ్ సునీల్, ట్రెజరర్ ఎం.రోహిత్ కుమార్, పంచాయితీ కార్యదర్శుల అధ్యక్షుడు ఎన్.రంజిత్, వైస్ ప్రెసిడెంట్ ఎం.గణేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.అనిల్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.




## సింగరేణి భవన్‌లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14 : సింగరేణి భవన్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకన్న జాదవ్ కూడా పాల్గొని అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు సమాజ అభ్యున్నతికి మార్గదర్శకాలని, ప్రతి ఒక్కరూ వాటిని తమ జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను ఆచరణలో పెట్టడం ద్వారానే సమాజంలో సుస్థిర మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్క ర్ పట్ల తమ గౌరవాన్ని చాటుకున్నారు.



## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కాగజ్‌నగర్, ఏప్రిల్ 14 :కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులైన గౌరి, వెంకటి పాపయ్య లను సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు సన్మానించి పారితోషికం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పట్టణ ప్రగతిలో గొప్ప సేవ అందిస్తున్నారని వారిని ఇతోధికంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా సన్మానించుకోవడం ద్వారా సమాజానికి మంచి సందేశం ఇచ్చిన వారమవుతామని తెలిపారు.



## కందుకూరులో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సత్తుపల్లి, ఏప్రిల్ 14 : ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండలంలోని కందుకూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మందపాటి వెంకట రెడ్డి, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తుచేశారు సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యతపై ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గొర్ల ప్రభాకరరెడ్డి,తుమ్మూరు వెంకటరెడ్డి, నాగరాజు, బూరుగు కృపా,సామెలు,నాగ శ్రీను,బూరుగు ఇసాక్, సామెలు, నాగమణి పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు, యువత పాల్గొన్నారు. అంబేద్కర్ నినాదాలతో కందుకూరు మారుమోగింది.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



టేకులపల్లి, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ రచయిత, సమానత్వానికి ప్రతీక, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం భద్రాద్రి జిల్లా టేకులపల్లి ఎంపిడిఓ., కార్యాలయం, సులానగర్ పంచాయతీ కేంద్రంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. టేకులపల్లి మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రోడ్డు ప్రమాదాలు నివారణ అరైవ్ అలైవ్ కార్య క్రమంలో హెల్మెట్ ధరించి ముత్యాలంపాడు ఎక్స్ రోడ్డు నుండి సులానగర్ వరకు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు సహకరించాలని హెల్మెట్ ధరించటం వల్ల ప్రమాదాలను కొంతమేర వరకు తగ్గించవచ్చు అని అన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి బైక్ ప్రయాణాలు చేయాలని, రోడ్డు నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. టేకులపల్లి సిఐ,బత్తుల సత్యనారాయణ, ఎస్సై రాజేం దర్, ఎంపీడీఓ మల్లీశ్వరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవా నాయక్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మిత్రులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం శ్రమించిన అంబేద్కర్ అందరివాడు

### - రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల
### - కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళులర్పించిన కొత్వాల



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, ఏప్రిల్ 14 : పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన అంబేద్కర్ అందరివాడు అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయానికి చిహ్నం అయిన భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భద్రాద్రి జిల్లా పాల్వంచలో బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు. పాల్వంచ అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.దమ్మపేట సెంటర్ లో అక్షయ సంస్థ నేత కటుకూరి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సామాజిక అసమానతలు, కులవివక్షాలు, ఆర్థిక వెనుకబాటుతనం రూపుమాపడానికి అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారన్నారు. అంబేద్కర్ అన్ని కులాల, మతాల, వర్గాల, అన్ని ప్రాంతాల ప్రజల నాయకుడు అని కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో కొత్తగూడెం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు కాల్వ భాస్కరరావు, సీరపు సుగుణ, దున్నపోతుల మణి, బాలు నాయక్, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు వాసుమల్ల సుందర్ రావు, చింతా నాగరాజు, కొమ్రాజు విజయ్, కొత్తపల్లి సోమయ్య, పెంకి శ్రీను, బండి లక్ష్మణ్, దాసరి యాకయ్య, అశోక్, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి. గజ్జి శ్రీను, బండి చిన్న వెంకటేశ్వర్లు, యమ్మన మల్లిఖార్జున్, బండి నాగరాజు, భట్టు మురళి, ప్రభాకర్, వాసుమల్ల సోమయ్య, దున్నపోతుల రవి, యేల్పుల, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సత్తుపల్లి, ఏప్రిల్ 14 : ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయానికి ప్రతీక అయిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళు లర్పించారు.మంగళవారం సత్తుపల్లి పట్టణంలోని పోస్టాఫీస్ సమీపంలోని మెయిన్ రోడ్‌లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి గౌరవాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమలపాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నారావు, సీనియర్ నాయకుడు చల్లగుళ్ల రావు, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## గిరిజన విద్యార్థులకు కొత్తగూడెం 16వ డివిజన్‌లో పౌర సన్మానం

### సన్మానించిన కార్పొరేటర్ మునిగడప పద్మ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, ఏప్రిల్ 14 : కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తాజాగా ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన గిరిజన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. చిట్టిరామవరం ప్రాంతానికి చెందిన భూక్య ప్రజ్ఞ బాయి, భూక్య ఝాన్సీ బాయి ఎంపీసీ విభాగంలో విశిష్ట ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. ప్రజ్ఞ బాయి 1000 మార్కులకు గాను 984 మార్కులు, ఝాన్సీ బాయి 853 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి వేడుకలలో భాగంగా అంబేద్కర్ చమన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు విద్యార్థులను శాలువాలతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ, సాధారణ కుటుంబానికి చెందిన గిరిజన విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం గర్వకారణమని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు, స్థానిక ప్రజలు, నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్నిమాపక సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సురేష్ కుమార్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, ఏప్రిల్ 14 : అగ్నిమాపక సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సురేష్ కుమార్ పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అగ్నిమాపక సిబ్బంది ధైర్యసాహసాలు, త్యాగాలు గుర్తుచేసుకునేందుకు ఈ వారోత్సవాలు ఉపయోగపడతాయన్నారు. అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాలతో పాటు రోడ్డు ప్రమాదాలు, భూకంపాలు, వరదలు ఇతర అత్యవసర పరిస్థితుల్లో కూడా ప్రజల ప్రాణాలు రక్షించడానికి ముందుంటారన్నారు. ఇంట్లో ప్రమాదాలు జరగకుండా తీసుకువాల్సిన జాగ్రత్తలు, ప్రజలకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించడం, చిన్నపాటి జాగ్రత్తలతో పెద్ద ప్రమాదాలను ఎలా నివారించవచ్చు అనే అంశాలపై వివరించనున్నట్లు తెలిపారు.



అగ్ని మాపక దినోత్సవంతో పాటు ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక భద్రతా వారోత్సవం నిర్వహించడం ప్రత్యేకమని, ఈ వారం రోజుల పాటు పాఠశాలలు, కార్యాలయాలు, రద్దీ ప్రదేశాల్లో, పరిశ్రమల్లో మాక్ డ్రిల్స్, ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా 20 న ముగింపు రోజు సందర్భంగా వ్యాసరచన పోటీలు, చిత్రకళ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి తెలిపారు.

## వయోవృద్ధులు డే కేర్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ కె.హరిత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, ఏప్రిల్ 14 : వయోవృద్ధులు జిల్లా కేంద్రంలోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జూబ్లీ మార్కెట్ ఏరియాలో మహిళా, పిల్లల, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కామ్డే అనిల్, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మెంగ్రే ఆకాష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధులకు డే కేర్ సెంటర్ ద్వారా మెరుగైన సేవలు లభిస్తాయని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించడంలో అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో సమన్వయంతో కృషి చేస్తుందని తెలిపారు. డే కేర్ సెంటర్ ఏర్పాటు వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, సెక్షన్ ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి రవి, రాజంపేట సర్పంచ్ బుర్స పోచయ్య, కౌన్సిలర్లు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.




## టేకులపల్లిలో బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జన్మదిన వేడుకలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



టేకులపల్లి, ఏప్రిల్ 14:భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు శంభు నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు భక్తులు మాట్లా డుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ హథిరాం నాయక్, నియోజకవర్గం నాయకులు బోడ పుణ్య నాయక్, రవిరాథోడ్, మండల ప్రధాన కార్యదర్శి బాధాబత్ సురేష్ నాయక్ ,సీనియర్ నాయకులు చిక్క వెంకటేశ్వర్లు, సత్యం, మహిళ నాయకురాలు పార్వతి, బోడగంగ, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో సివిల్ సప్లై అధికారుల ఆకస్మిక తనిఖీలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



భద్రాద్రి-కొత్తగూడెం, ఏప్రిల్ 14 : భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా పౌరసరఫరాల శాఖ డీఎస్ఓ ఎన్ ఫోర్స్ మెంట్ డిటి రాజులు పాల్వంచ పట్టణంలోని పలు రేషన్ షాపులలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీలో భాగంగా షాపులను పరిశీలించి, పంపిణీలో లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించారు. పారదర్శక పంపిణీకి కావలసిన సలహాలు, సూచనలు స్వీకరించారు. అనంతరం రేషన్ డీలర్షిప్ ఆథరైజేషన్, స్టాక్ పొజిషన్, పంపిణీ గురించి రికార్డులను పరిశీలించారు.

## ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, ఏప్రిల్ 14 : భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ జయం తి సందర్భంగా స్పీచ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజే శారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ ప్రతినిధులు, ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధులు లోగాని శ్రీనివాస్, మహమ్మద్ ఖాసిం, ఖాదర్ మోహినుద్దీన్, థామస్, సమ్మయ్య, నాగభూషణం, జ్యోతిరాణి, జరీనాబీ, అంజమ్మ, హైమావతి, కళ్యాణి, కళావతి, యశోద, తదితరులు పాల్గొన్నారు.



## టేకులపల్లి మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

టేకులపల్లి, ఏప్రిల్ 14 : భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండలం లో మంగళవారం అంబేద్కర్135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ సర్పంచుల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భం గా పలువురు వక్తలు మాట్లాడుతూ, బి.ఆర్. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల వారి కోసం కృషి చేశారన్నారు. అంటరానితనం కుల నిర్మూలన కోసం చాల శ్రమించాడన్నారు.గ్రంథాలయంలో చదివి ఉన్నతస్థాయికి చేరుకొని భారత రాజ్యాంగాన్ని రచించి నాడని కొనియాడారు. అంతటి గొప్ప వ్యక్తి పుట్టిన రోజు జరుపుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమలలో గ్రంథ పాలకుడు నాగన్న, టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్, అజ్మీర అరుణ, కోడెం రాఘవమ్మ, బట్టు శివ, గొల్లపల్లి, బోడు, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు పాల్గొన్నారు.

## గురుకుల స్టేట్ ర్యాంకర్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్ అంకిత్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



భద్రాద్రి-కొత్తగూడెం, ఏప్రిల్ 14 : భద్రాద్రి జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హనుమాన్ బస్తీకి చెందిన విద్యార్థిని ఈ.సాత్విక ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించి ప్రతిభ చాటుకుంది. సాధారణ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి, స్నేక్ రెస్క్యూ టీం వ్యవస్థాపకుడు ఈ. సంతోష్ బాబు కుమార్తె అయిన సాత్విక గురుకులంలో చదువుతూ ఈ ఘనత సాధించడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ సాత్వికను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 991 మార్కులు సాధించడం గొప్ప విజయమని ప్రశంసించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న ఉపాధ్యాయుల ప్రతిభకు సాత్విక విజయం నిదర్శనమని, ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులు కూడా ఉన్నత ఫలితాలు సాధించగలరని ఆమె నిరూపించిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, లక్ష్య సాధనలో ముందుకు సాగాలని సాత్వికకు ఆశీస్సులు తెలిపారు. ఈ సందర్భంగా సాత్విక తండ్రి ఈ. సంతోష్ బాబు, ప్రాణదార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా కూడా సేవలందిస్తున్న ఆయన, జిల్లా కలెక్టర్‌కు పూల మొక్క అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాత్విక మేనమామ ఎన్.శ్రీకాంత్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

### సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)




పాల్వంచ, ఏప్రిల్ 14 : భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత పాల్వంచ 47 డివిజన్ పరిధిలో కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వరరావు యువ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ తో కలసి, సిపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే.సాబీర్ పాషా ప్రారంభించారు. కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు, యువ సేన సభ్యులు, డివిజన్ లోని ముఖ్యులు, సిపీఐ నాయకులు, స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- మహిళా సాధికారతకు వీ-హబ్ కీలక వేదిక
- డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణతో యువతకు కొత్త అవకాశాలు
- టాస్క్ ద్వారా నైపుణ్యాభివృద్ధి-ఉద్యోగాలకు మార్గం
- టి-ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికీ ఆధునిక విద్య
- మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- వీ-హబ్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పెద్దపల్లి, ఏప్రిల్ 14 : మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి వీ-హబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ వీ-హబ్ మహిళా సాధికారతకు ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు. పెద్దపల్లికి వీ-హబ్ తీసుకురావడానికి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అనేకసార్లు ప్రతిపాదనలు ఇచ్చారని గుర్తు చేశారు. మహిళలు చిన్న వ్యాపార యూనిట్లు ప్రారంభించి సీఈఓ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో వీ-హబ్ పనిచేస్తుందని అన్నారు. గత రెండేళ్లుగా వీ-హబ్ సీఈఓ సీత అద్భుతంగా సేవలందిస్తున్నారని ప్రశంసించారు. టి-ఫైబర్ ద్వారా ఆధునిక విద్యను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. చిన్న టీవీ కూడా కంప్యూటర్‌లా ఉపయోగపడే విధంగా టెక్నాలజీ అందుబాటులోకి వస్తోందని తెలిపారు. ఇప్పటికే గ్రామాలకు టి-ఫైబర్ చేరిందని, త్వరలో ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, దీనికి ప్రజల సహకారం అవసరమని కోరారు. రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, భవిష్యత్తులో ఇవి విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. పిల్లలు చిన్న వయసులోనే ఏఐ టూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డిజిటల్ లిటరసీ సమ్మర్ క్యాంపులను పైలట్ ప్రాజెక్ట్‌గా రామగుండం, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మండలాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. తరువాత ఈ కార్యక్రమాన్ని మొత్తం జిల్లాకు విస్తరించనున్నామని చెప్పారు. మంత్రి అయిన తర్వాత పెద్దపల్లిలో టాస్క్ సెంటర్ ప్రారంభించి, విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం మంచి విద్య ఉన్నా ఉద్యోగాలు రాకపోవడం ఒక సమస్యగా ఉందని, దీనికి పరిష్కారంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. హైదరాబాద్ తర్వాత తొలి టాస్క్ సెంటర్ పెద్దపల్లిలోనే ప్రారంభించామని, ఇక్కడ శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు మంచి వేతనాలతో ఉద్యోగాలు పొందారని తెలిపారు. టాస్క్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేను అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగాలు అందరికీ సాధ్యం కాకపోవడంతో ప్రైవేట్ రంగానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని యువతకు సూచించారు. ఏటీసీ సెంటర్లు, టాస్క్ వంటి కార్యక్రమాలు ఈ లక్ష్యంతోనే ప్రారంభించామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వైఎస్సార్ కాలంలో మహిళలను లక్షాధికారులుగా చేస్తామని చెప్పి సాధించామని, ఇప్పుడు అదే విధంగా కోటీశ్వరులుగా చేస్తామని అన్నారు. ఎస్హెచ్జీ లకు ఇచ్చే బ్యాంక్ లింకేజ్ రుణాలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. వీ-హబ్ ద్వారా ఎస్హెచ్జీ ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. మహిళలు ఉత్పత్తి నాణ్యతతో పాటు ప్యాకేజింగ్, బ్రాండింగ్‌పైనా దృష్టి పెట్టాలని సూచించారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న మహిళలను హైదరాబాద్‌కు తీసుకెళ్లి మరింత పరిజ్ఞానం అందించనున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఈ సదుపాయాలను నియోజకవర్గ స్థాయికి విస్తరించనున్నామని చెప్పారు. పెద్దపల్లి మహిళలు సహకరిస్తేనే వీ-హబ్ విజయవంతమవుతుందని, వారిపై పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ రోజు పెద్దపల్లిలో ప్రారంభమైన వీ-హబ్ రేపు రామగుండం, మంథని ప్రాంతాలకు విస్తరించనుందని చెప్పారు. శ్రీరాంపూర్‌లో ప్రారంభించిన ఏఐ ల్యాబ్ విజయవంతమై, ఇప్పుడు అన్ని పాఠశాలలకు విస్తరించే ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఏ విద్య అయినా సాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరిగా మారుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు విస్తృత అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. మార్కెట్లో మంచి ప్యాకింగ్ ఉన్న ఉత్పత్తులను ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నందున, ఎస్.హెచ్.జి మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు కూడా ఆకర్షణీయమైన ప్యాకింగ్ ఉండాలని సూచించారు. టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలు ప్రపంచ స్థాయి డిజైన్లతో దుస్తులు తయారు చేస్తున్నారని, పెద్దపల్లి మహిళల్లో అపార ప్రతిభ ఉందని అన్నారు. లింగాపూర్ ప్రాంతానికి చెందిన మహిళలు ఆర్గానిక్ షాంపూ, పేస్ట్ వంటి ఉత్పత్తులు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. వీ-హబ్ ద్వారా ఈ ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్, ప్రజల్లో అవగాహన కల్పించవచ్చని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళల కోసం అనేక కార్యక్రమాలు ప్రారంభించామని, గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వడ్డీ రహిత రుణాలపై పెద్దగా దృష్టి పెట్టలేదని విమర్శించారు. సుమారు రూ.3100 కోట్ల పెండింగ్ బకాయిలను వదిలివేసిందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ఎస్.హెచ్.జి లను బలోపేతం చేస్తూ బస్సులు, సోలార్ ప్లాంట్లు, కుట్టు యంత్రాలు, పెట్రోల్ బంకులు వంటి వ్యాపార అవకాశాలను మహిళలకు కల్పిస్తోందన్నారు. మహిళలు తయారు చేసే ఆహార ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతున్నప్పటికీ సరైన బ్రాండింగ్ లోపించిందని, ఆ లోటును వీ-హబ్ తీర్చగలదని పేర్కొన్నారు. టాస్క్ సెంటర్ మంచి ఫలితాలు ఇస్తోందని, జిల్లా కేంద్రం కావడంతో పెద్దపల్లిలో వీ-హబ్ ఏర్పాటు చేయడం సముచితమని అన్నారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తెలంగాణలో మొదటి స్థానం సాధించి ఇటీవల అవార్డు పొందిందని, దీనికి కృషి చేసిన సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రిలో ఎంఆర్ఐ, సిటి స్కానింగ్ సదుపాయాలు కల్పించాలని మంత్రి కోరారు. ఓపి 200 నుంచి 1000కి పెరిగినట్టు, నెలకు 200 ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి కూడా రోగులు పెద్దపల్లి ఆసుపత్రికి వస్తున్నారని పేర్కొన్నారు. పెండింగ్ ఆసుపత్రి పనులను వేగంగా పూర్తి చేసి, 2026 డిసెంబర్ నాటికి కొత్త భవనాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వీ-హబ్ మహిళా సంఘాల ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్, అవసరమైన అనుమతులు పొందడంలో సహాయపడుతుందని తెలిపారు. ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరచడంలో కూడా వీ-హబ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల కొత్త ఆలోచనలు కార్యరూపం దాల్చేందుకు ఈ వేదిక దోహదం చేస్తుందని అన్నారు. అదేవిధంగా ఆరు నెలల క్రితం అడవి శ్రీరాంపూర్‌లో ప్రారంభించిన ఏఐ ల్యాబ్ మంచి ఫలితాలు ఇచ్చిందని, తరువాత జిల్లాలోని పాఠశాలలకు విస్తరించామని తెలిపారు. ప్రస్తుతం టి-ఫైబర్‌తో కలిసి మంథని, రామగుండం, సుల్తానాబాద్, పెద్దపల్లి ప్రాంతాల్లో విద్యార్థులకు రోబోటిక్స్, ఏఐ టూల్స్‌పై సమ్మర్ క్యాంపులు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంథని, ముత్తారం మండలాల పాఠశాలల్లో ఏఐ టూల్స్‌ను పాఠ్యాంశంలో భాగంగా ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. మంథనిలో టీ-వర్క్స్, పెద్దపల్లి లో టాస్క్, వీ-హబ్ వంటి సంస్థలు ఏర్పాటు కావడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. మరో నెలలో మంథనిలో మరో టాస్క్ కేంద్రం ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. టాస్క్ కేంద్రం ద్వారా శిక్షణ పొందిన యువతకు మంచి వేతనాలతో ఉద్యోగాలు లభించాయని, అదే ఉత్సాహాన్ని వీ-హబ్ కార్యకలాపాల్లో కొనసాగించాలని సూచించారు. పెద్దపల్లిలో వీ-హబ్‌ను విజయవంతం చేసి ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో సుమారు 91 వేల మహిళలు ఉన్నారని, వారు వివిధ రకాల ఉత్పత్తులు, ఆహార పదార్థాలు, నూనెలు తయారు చేస్తున్నారని తెలిపారు. ఈ ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు రామగుండంలో మరో వీ-హబ్ ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రామగుండం పట్టణ ప్రాంతం ఎక్కువగా ఉండడంతో ప్రతి ఇంట్లో చదువుకున్న యువత ఉన్నప్పటికీ నిరుద్యోగం సమస్య ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ, ఎస్హెచ్జీ ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. రామగుండంలో జెన్కో కు చెందిన కొన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని విద్య, పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగపడే సంస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీ ఫైబర్ ఎండి శివ ప్రసాద్, వీ హబ్ సీఈఓ సీత, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో పండుగలా అంబేద్కర్ జయంతి వేడుకలు

## పార్టీలకు అతీతంగా జయంతి ఉత్సవాలు, ఘన నివాళులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, ఏప్రిల్ 14 : ప్రపంచ మేధావి,భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు భద్రాద్రి జిల్లా పారిశ్రామిక ప్రాంతం పాల్వంచ పట్టణం, మండలంలో మంగళవారం ఒక పండుగ లాగా పార్టీలకు అతీతంగా జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.దేశానికి అయన చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణా బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో... పాత పాల్వంచ, శ్రీనివాస కాలని, వికలాంగులకాలని, సీతరాంపట్నం, అంబేద్కర్ సెంటర్లో గల విగ్రహాలకు నివాళులు అర్పించారు. సెక్రటరీ శనగ రామచందర్ రావు, శనగ వెంకటేశ్వర్లు, సల్లాకుల శంకర్, మంజూర్, గుర్రం లక్ష్మయ్య, బండి వెంకటేశ్వర్లు, గొడ్ల మోహన్ రావు, మంజునాథ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణా స్టేట్ ఎలక్ట్రసిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేటీపీయస్ అంబేద్కర్ సెంటర్లో ఐదు ఆరు దశల చీఫ్ ఇంజనీర్ మేక ప్రభాకర్ రావు, ఏడవ దశ చీఫ్ ఇంజనీర్ సూర్య నారాయణ చేతూల మీదుగా కేక్ కట్ చేసారు. సూపర్నెంట్ ఇంజనీర్లు శివరాం రెడ్డి, యుగపతి, గుర్రం రాజ్ కుమార్, హరిలాల్, మోక్షవీర్, డిప్యూటీ సీసీఏ రామారావు, అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కూరపాటి రమేష్, రీజినల్ ప్రెసిడెంట్ వరికూటి శ్రీనివాసరావు, రాజయ్య, ధర్మరాజు, ఏడిఈ సత్యనారాయణ, ప్రసాద్, కన్నయ్య, సింగిసెట్టి శ్రీను, బీసీ నాయకులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు. జగన్నాధపురం గ్రామ పంచాయితి కార్యాలయంలో... గ్రామ కార్యదర్శి, సర్పంచ్ బాణోత్ అనిత, ఉప సర్పంచ్ పెండ్లి సత్యనారాయణ, జిల్లా ఆర్డిఏ డైరెక్టర్ బాదర్ల జోషి కుమార్, వార్డు మెంబర్లు బాణోత్ కుమార్, పంతిని సంధ్య, గ్రామ పెద్దలు, మహ్మద్ షాబుద్దీన్ ఖాన్, ధర్మపురి ప్రసాద్, సిర్రా భాస్కర్, కాటిరేగుల నర్సింహారావు, ఫీల్డ్ అసిస్టెంట్ మాలోత్ శంకర్, అంగన్వాడీ టీచర్ ధర్మసోత్ అరుణ, హెల్త్ వర్కర్ సత్యాల రమణ, పంచాయితి వర్కర్స్ భోగి వెంకన్న, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు. సీ.పీ.ఐ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం చంద్ర రాజేశ్వర రావు భవన్ లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం,అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్, పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావ్, వైయస్ గిరి,నరేష్, యస్. ఏ రహమాన్, నరేష్,గౌస్ పాషా, దినేష్, పండు, గుర్రం వెంకటరత్నం, రామాచారి, లాల్ పాషా, అల్లి వెంకటేశ్వర్లు, కోమటి శ్రీను, జకరయ్య, రాము, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అఖిల భారత యస్సీ, యస్టీ హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో...పాల్వంచ అంబేద్కర్ సెంటర్లో, జాతీయ రహదారి ప్రక్కన గల అంబేద్కర్ విగ్రహానికి పార్టీలకు అతీతంగా నివాళులు అర్పించారు.కాలవ ప్రకాష్ రావు, కాలవ దేవదాసు,కాలవ భాస్కర్ రావు,దాసరి నాగేశ్వర రావు,కొత్తపల్లి సోమయ్య, రాజేంద్ర కుమార్, వాసుమల్ల సుందర్ రావు, ఫారెస్ట్ శంకర్, పెంకి శ్రీను, జూపూడి ప్రభాకర్ రావు, కత్తి శ్రీను, గంజి శ్రీను,బండి లక్ష్మణ్, ఉండేటి ఆనంద్, ఉండేటి యేసుపాదం, కాంగ్రెస్ పార్టి నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, కోనేరు చిన్ని,కొండం వెంకన్న,సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, బీజేపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,తెలంగాణా జన సమితి జిల్లా అధ్యక్షుడు బరగడి దేవదానం, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముంతపురి రాజ్ గౌడ్, కిలారు నాగేశ్వర్ రావు, సయ్యద్ రషీద్, సీతారామిరెడ్డి, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, సీపీయం పార్టీ దొడ్డ రవి, రమేష్ రాథోడ్, కట్టుపల్లి అంబేద్కర్, కనగాల అనంతరాములు, జానకిరాములు, ప్రకాష్,తురక లక్ష్మయ్య, బానోత్ రాము నాయక్, కార్పొరేషన్ కమీషనర్ సుజాత, పాల్వంచ సీఐ సతీష్,



టౌన్ యస్ఐలు నాగరాజు,జీవన్ రాజ్, పాల్వంచ జర్నలిస్ట్ లు చంద్ర నర్సింహారావు, అబ్బురాం, లెనిన్, మస్నా శ్రీను, శనగ రామచందర్ రావు, బర్ల వెంకటరావు, జీవి రత్నం, కార్పొరేటర్లు బాలు నాయక్, గుర్రం వెంకటేశ్వర్లు,సింధు తపశ్వీ, నామా కీర్తి,చెరుకు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. స్వేరో రాష్ట్ర అధ్యక్షుడు చిలుకబత్తిని వీరయ్య ఆధ్వర్యంలో కేటీపీయస్ సీఈ, యస్ఈ చేతూల మీదుగా మున్సిపల్ కార్పొరేషన్ మహిళా పారిశుద్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణి చేసారు.



# అంబేద్కర్ ఆశయ సాధనలో నడవడమే మన లక్ష్యం కావాలి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష సాధనలో నడవడమే మన లక్ష్యంగా ఉండాలని పలువురు కోరారు. మంగళవారం అంతర్గాం మండల కేంద్రంలో నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సభలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్, అంతర్గాం సర్పంచ్ అంగోత్ రవి, నాయక్ మాజీ ఎంపీపి ఉరిమెట్ల రాజలింగం, ఇండి బిల్లి రవికుమార్, సత్తయ్య గౌడ్, ఎంపీడీవో తిరుపతి, ఎంపీఓ వేణుమాధవ్, ఆనంద్, నర్సయ్య, లింగస్వామి, నాగమ్మ, హిందీ బిల్లి, విజయ్, మల్లయ్య, శీను తదితరులు పాల్గొన్నారు

# దేశ మానవాళికి ప్రేరణగా నిలిచే ఆదర్శనీయుడు అంబేద్కర్

**అంబేద్కర్ కీర్తి అజరామారం.. ఆయన స్ఫూర్తి చిరస్మరణీయం**

**భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



వనపర్తి, ఏప్రిల్ 14 : అంబేద్కర్ ఒక వర్గానికి నాయకుడు కాదని, దేశం మానవళి అందరికీ ప్రేరణగా నిలిచే గొప్ప ఆదర్శనీయుడు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు , రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. మంగళవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి , కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నేతృత్వంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో ఆయన ఒక గొప్ప సామాజిక సంస్కర్త, రాజ్యాంగ నిర్మాత, సమానత్వం కోసం, మార్కులు స్వేచ్ఛ, సమన్యాయం కోసం విశేషంగా కృషి చేసిన మహోన్నత నాయ కుడని కొనియాడారు. సమాజం సమానత్వం విద్యా మహిళా సాధికారత కోసం ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన నేటి తరానికి మార్గ దర్శకంగా నిలుస్తున్నాయని, ఆయన చూపిన దారిలో నడపడం ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరు విద్యతోనే వారు కలలు కన్నా స్వప్నాన్ని నెరవేర్చుకుంటారన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు ఆత్మగౌరవం పెంపొందించే దిశగా అంబేద్కర్ ఆలోచనలు, ఆయన కలలుగన్న ఆశయాలు ఎంతో ప్రేరణనిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, బి కృష్ణ, కౌన్సిలర్ ధనలక్ష్మి, మహేశ్వరి, సౌమ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు



# బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని సన్మానించిన దావ వసంత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, ఏప్రిల్ 14 : జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ నివాసంలో మంగళవారం నూతనంగా ఎన్నికైన జగిత్యాల జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్ర నర్సయ్య, జనరల్ సెక్రటరీ అందే మారుతి, వైస్ ప్రెసిడెంట్ మారిపెల్లి సత్య ప్రకాష్, జాయింట్ సెక్రటరీ బెజ్జరపు ప్రవీణ్ కుమార్, ట్రెజర్ జున్ను రాజేందర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ ఎండీ సలీం, ఏజిపి ఓంప్రకాష్ లను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం ప్రవీణ్, చిట్ల రమణ, సారంగపూర్ మండల అధ్యక్షుడు తేలు రాజు తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి
- మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణంతో 10 వేల కోట్ల ఆదా
- ఇందిరమ్మ ఇండ్ల కోసం డబ్బులు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు
- మహిళా సాధికారత లక్ష్యంగా వీ-హబ్ ప్రారంభం
- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలశాఖా మంత్రి శ్రీధర్ బాబు
- పలు సంక్షేమ కార్యక్రమాల లబ్ధిదారులకు వివిధ పథకాలను
- పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంథని, ఏప్రిల్ 14: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంథనిలోని శివ కిరణ్ గార్డెన్స్ లో మంథని నియోజకవర్గ పరిధిలోని సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ, అంగన్వాడి టీచర్లకు మొబైల్ ఫోన్లు, గ్యాస్ స్టౌ పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పాలన వచ్చిందని, ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో మహాలక్ష్మి పథకం క్రింద డిసెంబర్ 9 నుంచి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ప్రారంభించామని, ఇప్పటి వరకు 290 కోట్లకు పైగా జీరో టికెట్స్ మహిళలకు జారీ చేయడం జరిగిందని, మహిళలు 10 వేల కోట్లకు పైగా డబ్బులు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆదా చేసుకున్నారని మంత్రి తెలిపారు. మంథని డిపో నుంచి మహిళలు చేసిన ఉచిత ప్రయాణాల వల్ల దాదాపు 67 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని తెలిపారు. నేడు అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్, గ్యాస్ స్టవ్ లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. సెల్ ఫోన్ ద్వారా సాంకేతికతంగా మరింత మెరుగైన సేవలు ప్రజలకు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్ణీత కాలంలో పనులు పూర్తయ్యే విధంగా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి సూచించారు. మే నెల తర్వాత మరో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు ఇందిరమ్మ ఇండ్లు చేరుతాయని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఎవరైనా రూపాయి వసూలు చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు ఇప్పిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని, ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లుల చెల్లింపు చేయడం జరుగుతుందని, ఎటువంటి సిఫార్సు నడువదని, ఎవరికి ఇవ్వవద్దని మంత్రి పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరమే రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. నిరుద్యోగ యువత కోసం గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4, పోలీస్, విద్యా, వైద్య, ఇంజనీరింగ్, సంక్షేమ శాఖలో వివిధ పరీక్షలు విజయవంతంగా నిర్వహించి 70 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేశామని అన్నారు. గత పాలకుల హయాంలో వడ్డీ లేని రుణాల కింద మహిళా సంఘాలకు ఒక్క రూపాయి కూడా రాలేదని, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రెగ్యులర్ గా మహిళా సంఘాలకు వడ్డీ సొమ్ము పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా నేడు పెద్దపల్లిలో వీ-హబ్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. పిల్లలకు అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలతో చదువుకోవాలనే లక్ష్యంతో అడవిసోమన్ పల్లిలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తున్నామని అన్నారు. పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు కూడా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన ఘటనలో చాలా మంది బాధితులను ఆసుపత్రిలో జాయిన్ చేయడానికి ముందుకు రావడం లేదని, దీనిని నివారించేందుకు ప్రభుత్వం 'రహ వీర్' పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని, ప్రమాదం జరిగినప్పుడు బాధితులను గోల్డెన్ అవర్ లో ఆసుపత్రిలో జాయిన్ చేస్తే 25 వేల రూపాయల ప్రోత్సాహకం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రైవేట్ ఆస్పత్రిలో జాయిన్ చేస్తే చికిత్స కోసం లక్షన్నర వరకు ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు మంథని పట్టణంలో రూ.32 లక్షల డిఎంఎఫ్టి నిధులతో చేపట్టిన జెబిఎస్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రిన్నోవేషన్ పనులను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిపి రామ్ రెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## సామాజిక న్యాయశీ అంబేద్కర్ చూపిన మార్గం

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, ఏప్రిల్ 14 : భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,జిల్లాఎస్పీ శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ నగేష్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం,హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను స్మరించుకున్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు,విద్యా,ఉపాధి అవకాశాలు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని తెలిపారు.యువత అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆదర్శప్రాయుడని,అంబేద్కర్ జీవితంలో ఎన్నో ఒడిదుడు కులను ఎదుర్కొన్ని ఉన్నత స్థాయిలో ఎదిగారని అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్,జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎఫ్ఓ జోజి,మున్సిపల్ చైర్మన్ కానుగురాధిక భూపతి రాజ్, ఆర్డీవో రమాదేవి,టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్,రాజ్ కుమార్,కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్య,ఉత్సవాల కమిటీ చైర్మన్ దుబాషి సంజీవ్,వైస్ ఛైర్మన్ గరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్, కడారి నాగరాజ,పాతూరి రాజు,సంజీవ,మురళీ, మైనయ్య, శ్యామిల్, బాలరాజు,అశోక్,యాదగిరి,సురేష్,సంగమేశ్వర్,బలరాం తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల , ఏప్రిల్ 14 : కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తోట ఆంజనేయులు మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఆయన చరిత్రను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్. వైస్ ప్రెసిడెంట్ నాగనిర్మల, జాయింట్ సెక్రటరి కె.దీనేష్, కోశాధికారి ప్రేమ్ కుమార్, శ్రీనివాసరావు, బోయిని సత్యం, చెన్న విశ్వనాథం, ఫసియుద్దీన్, రాజశేఖర్, శివకుమార్, దురిశెట్టి శివ, సయ్యద్ అనాస్, వివేక్, శ్రావణి, ఉమ, అల్లె రాము, మర్రిపెల్లి గంగాధర్, రాకేష్, సృజన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో మనుషులంతా ఒక్కటే...

## అంబేద్కర్ ఆశయాలు, సమానత్వంపై నిరంతరం కృషి చేయాలి

### డిసిసి చీఫ్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, ఏప్రిల్ 14 : కుల ,మతం, జాతిలకు అతీతంగా ఏర్పాటు చేసిన సహా పంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, డిసిసి చీఫ్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి దేశ ప్రజాస్వామ్యంలో ఎవ్వరు ఎక్కువ కాదు.. మరొకరు తక్కువ కాదు.. మనుషులంతా ఒక్కటేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు.హొ మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏఐసిసి,టీపీసీసీ ఇచ్చినహొ పిలుపుమేరకు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కుల, మత, జాతీలకు అతీతంగా ఒకే చోట సహా పంక్తి భోజనం చేయాలని అధిష్టానం సూచించడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి నేతృత్వంలో సహా పంక్తి భోజనం కార్యక్రమాన్ని విధిగా నిర్వహించి ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి తో కలిసి శివసేన రెడ్డి పాల్గొని విజయవంతం చేశారు.హొహొహొ ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సహా పంక్తి భోజన కార్యక్రమంలో అందరితో కలిసి భోజనం చేయడం చాలా సంతోషాన్నిచ్చిందని అన్నా రు. కులం మతం వర్గం బేధాలు లేకుండా అందరూ కలిసి భోజనం చేయడం ఇది ఒక సమానత్వం సోద ర భావం సామాజిక ఐక్యతకు ప్రతీకగా



నిలుస్తుంది అన్నారు. అందరినీ సమానంగా చూడడం, అంటరానితనాన్ని నిర్మూలించడం సామాజిక బాధ్యత నడుచుకుంటే మనుషుల ంతా ఐక్యతగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రెటరీ నందిమల్ల యాద య్య, మాజీ డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, జనార్దన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.




## వేల్పుగొండలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### విగ్రహా ప్రతిష్టాకు భూమిపూజ చేసిన సర్పంచ్ నిరుడి దాస్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

టేక్మాల్ ఏప్రిల్ 14 : మండల పరదిలోని వేల్పుగొండ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ నిరుడు దాసు హాజరయ్యారు. కుల మతాలకు అతీతంగా గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విగ్రహ ప్రతిష్టాపన కోసం కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ..., అంబేద్కర్ ఆశయాలను యువత ఆచరించాలని, కులమతాలకు అతీతంగా దేశ అభివృద్ధికి కృషి చేయాలని.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యలో ముందుండాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలోగ్రామ కార్యదర్శి రాఘవేందర్ ఉప సర్పంచ్ ఎంపీ సుధాకర్ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు, గ్రామ వార్డు సభ్యులు బేగరి చక్రపాణి, కొండా ఆనందం, గంధం దేవసాయం ఛత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ అంగన్వాడి టీచర్, కవిత,సంగమణి,ఆశ వర్కర్ దివ్య,గ్రామ పెద్దలు, గంధం అబ్రహం,చెకినాల రాజకుమార్,అబ్బనీ వెంకటేశం, ఆకుల రమేష్, కేశయ్య, ఏసు, ముత్యయ్య, వసంత్, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీపీసీలో అంబేద్కర్ జయంతి వేడుకలు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్ సిటి (గోదావరిఖని), ఏప్రిల్ 14 : రామగుండం ఎన్టిపిసి – తెలంగాణ ఆధ్వర్యంలో ఎన్టీపీసీలో మంగళవారం అంబేద్కర్ జయంతి కార్యక్రమం ను నిర్వహించారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం 6:30 గంటలకు షాపింగ్ కాంప్లెక్స్ నుండి ప్రారంభమైన ప్రభాత్ బేరి తో వేడుకలు మొదలయ్యాయి. ఉద్యోగులు, సమానత్వం, ఐక్యత, సామాజిక న్యాయం అనే సందేశాన్ని వ్యాప్తి చేస్తూ ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు.ఉదయం 9:00 గంటలకు, బి.ఆర్. అంబేద్కర్ పార్కులో పుష్పాంజలి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఈడీ (ఆర్‌డటి) చందన్ కుమార్ సమంత, జీఎంలు, హెచ్ఓడీలందరితో కలిసి భారత రాజ్యాంగ నిర్మాతకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సభికులు ఆయన అమూల్యమైన సేవలు, ఆదర్శాలను స్మరించుకున్నారు. సాయంత్రం 7:00 గంటలకు కాకతీయ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఉత్సాహభరితమైన సాంస్కృతిక కార్యక్రమంతో ఈ కార్యక్రమం ముగిసింది. డాక్టర్ అంబేద్కర్ జీవితం, బోధనలు, వారసత్వాన్ని చాటిచెప్పే ప్రదర్శనలతో ఈ కార్యక్రమం ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో సాగింది.

## కేపీహెచ్‌బీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన విగ్రహాల ఆవిష్కరించిన బండి రమేష్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



కూకట్‌పల్లి, ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 136వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం వ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద కాంగ్రెస్ నాయకుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ నూతన విగ్రహాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, అంబేద్కర్ కుల, మత, ప్రాంత, వర్గాలకు అతీతమైన మహనీయుడని అన్నారు. అలాంటి మహనీయుడిని ఏ ఒక్క వర్గానికో, మతానికో పరిమితం చేయరాదని స్పష్టం చేశారు. భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన విశాల దృక్పథంతో పనిచేశారని పేర్కొన్నారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలిచిందని కొనియాడారు. నియోజకవర్గంలోని అల్లాపూర్, బాలనగర్, కేపీహెచ్‌బీ టెంపుల్ బస్ స్టాప్, వై జంక్షన్, ఓల్డ్ బోయిన్‌పల్లి, దయార్గూడ తదితర ప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ, ఎస్సీ, బీసీ సెల్ నాయకులు, సేవాదళ్ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం


### యం సి పి ఐ (యు ) ప్రజా సంఘాల నాయకులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని శేరిలింగంపల్లి, మియాపూర్, హైదర్‌నగర్‌లో ముజఫర్ అహమ్మద్ నగర్, ఓంకార్ నగర్, నడిగడ్డ తండా తదితర బస్తీలలో యంసిపిఐ (యు)–ప్రజా సంఘ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు తదంతరం యంసిపిఐ (యు)–ప్రజా సంఘ నాయకులు, పల్లె మురళి, ఇస్లావత్ దశరథ్ నాయక్, అంగడి పుష్ప మాట్లాడుతూరాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న భారత పాలకవర్గాలు పీడిత ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసాయని ఆందోళన వ్యక్తం చేశారు .డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో పీడిత బలహీన వర్గాలు రాజ్యాధికారం కోసం ఉద్యమాలు చేపట్టాలన్నారు .దేశంలోని మానవాదులు ఈరోజు భారత రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజా హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులైన కూడు, గూడు, గుడ్డ, విద్య,వైద్యం దేశ ప్రజలందరికీ ఉచితంగా అందే వరకు అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజలంతా ఉద్యమించా లన్నారు. ఈ కార్యక్రమంలో యంసిపిఐ (యు)–ప్రజా సంఘ నాయకులు, కుంభం సుకన్య, తాండ్ర కళావతి, టి అనిల్ కుమార్, యార్లగడ్డ రాంబాబు, శివాని, విమల, లలిత, శ్రీలత, ఇక్రాన్ షేక్, కృష్ణ, ఇసాక్, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



కూకట్‌పల్లి, ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా డివిజన్ పరిధిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అపారమని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగం ద్వారా బలమైన పునాది వేసిన మహనీయుడని తెలిపారు. పేద, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అనేక చట్టాలను తీసుకువచ్చి వారి అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదా యకమని, సమాజ అభివృద్ధికి ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళు ,, దళిత నాయకులు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఫైర్ సేఫ్టీ పోస్టర్ ఆవిష్కరణ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, ఏప్రిల్ 14 : అగ్ని ప్రమాదాలను నివారించేందుకు ఈనెల 14 నుంచి 20 వరకు ఫైర్ సేఫ్టీ వారోత్సవాలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ చిత్ర మిశ్రా.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సీపీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ అధికారులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టండి స్కాముల పైన కాదు

- కేసీఆర్‌కి లీగల్ నోటీసులు పంపడం సిగ్గు చేటు
- ఒక్క మహిళను ఐన కోటీశ్వరురాలిగా మార్చావా సీతక్క
- క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 14 : మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మహబూబాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతు సంబంధం లేకున్నా డైవర్షన్ కోసం మా నాయకుడు కేసీఆర్ కి లీగల్ నోటీసులు మంత్రి సీతక్క పంపడం చాల సిగ్గు చేటు అని, అవినీతి చేసిన సీతక్క కేసీఆర్, కేటీఆర్‌పై ఆనేక ఆరోపణలు చేస్తే అవినీతి పోతుందా అని ఆన్నారు. సెల్ ఫోన్ కుంభకోణం చేసిన మంత్రి సీతక్క నోరు ఆదుపులో పెట్టుకోవాలని, అవినీతి తప్ప, అభివృద్ధి చేతకాదు మీకు అని ఆంధ్రాలో 5జి ఫోటోలు తెలంగాణలో ఇచ్చినట్లు



ఫోటోలలో ప్రచారం చేసుకోవడం దారుణం అని ఆన్నారు. 38 వేల ఫోన్లు అంగన్వాడీలకు ఇచ్చి, 6 వేల ధర ఉన్న ఫోనుకు 14 వేలు పెట్టి కొన్నట్లు చూపడం అవినీతి కదా అని ఆరోపించారు. సీతక్క అవినీతి చేయలేదంటే ఫోన్ల కొనుగోలుపై విచారణ చేపించాలి, మహిళ మంత్రిగా ఉండి మాట్లాడే మాటలూ ఇవ్వేనా అంటూ ప్రశ్నించారు. సీతక్క మేము మీ కంటే ఎక్కువగా మాట్లాడగలం అని పేర్కొన్నారు. ఒకవైపు తెలంగాణలో 4జి ఫోన్లు అంగన్వాడీ టీచర్లకు పంచుతూ, కాంగ్రెస్ సోషల్ మీడియా వాళ్ళు ఆంధ్ర 5జి ఫోటోలను ఇక్కడ తెలంగాణలో ప్రచారం చేయడం సిగ్గుచేటు ఆన్నారు. 4జి ఫోన్ ఇచ్చి 5జి ఫోన్ ప్రచారం ఎంతవరకు సబబో మంత్రి సీతక్క జవాబు చెప్పాలన్నారు. అదివాసి బిడ్డ ఐతే ఇష్టం ఉన్నట్లు మాట్లాడుతావ, ఒక్క మహిళను ఐన కోటీశ్వరురాలిగా మార్చావా సీతక్క అని ప్రశ్నించారు. తక్షణమే మాజీ సీఎం కేసీఆర్‌కి సీతక్క క్షమాపణ చెప్పాలని అని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ పాలన మొత్తము స్కాంల మయం, నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అనేలాప్రభుత్వ తీరు ఉందని, సీతక్క చేతలకు, మాటలకు సంభందం లేదు అని ఆన్నారు. కేసీఆర్ హయాంలో శిశు సంక్షేమ శాఖ దేశంలో ముందు వరుసలో ఉంటే మీ ప్రభుత్వంలో కుళ్ళిన గుడ్లు ఇస్తు రాష్ట్రాన్ని తిరోగమాణంలోకి తీసుకెళ్లారని ఏద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టకుండా ప్రభుత్వ పథకంలో, ప్రతి స్కీములో స్కాములు చేసుకుంటూ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు తొందర్లోనే సాగనంపడం ఖాయం అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.




# ఇంటర్ ఫలితాలలో రావూస్ ప్రభంజనం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, ఏప్రిల్ 14 : ఇంటర్మీడియట్ ఫలితాల్లో రావూస్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులను సాధించి ప్రభంజనం సృష్టించారు. వనపర్తి ఇంటర్ ఫలితాల చరిత్రలోనే మొదటిసారిగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకును రావూస్ కళశాల సాధించిందని యాజమాన్యం ప్రకటించింది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎం.హసీత శ్రీ-996 (స్టేట్ ఫస్ట్ మార్క్బ) ఎం.అక్షయ-994, రింశ బేగం 994, బి.సంతోష్ నాయుడు-993, బైపీసీ విభాగంలో ఎం.గీతాంజలి 994 (జిల్లా ఫస్ట్), టీ.రాధ-991, బి.గోవిందమ్మ 990, ఎంఈసి విభాగంలో పి.కీర్తన-979, అయేషా బేగం 975, సిఈసి విభాగంలో ఎండి.ఫరూక్ ఖాన్ 955 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నిలిచారు. అలాగే ప్రథమ సంవత్సరంలో రావూస్ విద్యార్థులు సాధించిన రాష్ట్రస్థాయి మార్కులు ఎంపీసీ విభాగంలో కె.ప్రణయ తేజ 468, ఎం.లావణ్య 468, (ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఫస్ట్) వి.భార్గవి 467, ఎన్.భవిష 467, అలేఖ్య నందిని 467, నాగేంద్ర 467, శిల్ప రెడ్డీ 467, తేజ శ్రీ 466, కె .శ్రీకాంత్ 466, జియాయుద్దీన్ 466, షైక్ మాజ్ 466, బి.వినయ్ 465, అభిత్రేయని 465, జ్యోష్న 465, స్పందన 465, ఇ.రిషిత 465, పి.నందిని 464, బి.ఇందు 464, వై.రాజేష్ 462, బైపీసీ విభాగంలో భీంష్ 438, (స్టేట్ ఫస్ట్ మార్క్బ) బి.అశ్విని 437, కీర్తి 436, హేమంత్ 434, ఎం.ఇందు 432, ఎంఈసి విభాగంలో ఎం.చార్లెష్ 496, (స్టేట్ ఫస్ట్ మార్క్బ ) పి.అక్షయ 494, సిఈసి విభాగంలో సుధానవ 473 రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్, ఇ.రామ్ కుమార్, యాజమాన్య సభ్యులు ఎ.శ్రీనివాసులు, కె.శ్రీనివాసులు, పి.అమరేందర్ రెడ్డి, బి. రమేష్ రెడ్డి, అధ్యాపకులు అభినందనలు తెలిపినారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

- రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యంగా డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ఐక్యత ర్యాలీ
- ముఖ్య అతిథిగా హాజరైన డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ అఫ్ ఇండియా (డిఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో అన్ని సంఘాలను కలుపుకొని మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో నిర్వహించిన భారీ ఐక్యత ర్యాలీ ప్రదర్శన అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ ముఖ్య అతిథిగా హాజరై, ర్యాలీని ప్రారంభించారు. వెయ్యి మంది విద్యార్థులు, యువకులు, సామాజిక కార్యకర్తలతో సాగిన ఈ ప్రదర్శన నగరం వెంబడి ఐక్యత చాటుతూ ముందుకు సాగింది. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ ప్రసంగిస్తూ,బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం కేవలం ఒక వ్యక్తి చరిత్ర కాదు, అది ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప స్ఫూర్తిదాయక పాఠమని కొనియాడారు. నేటి మారుతున్న పరిస్థితుల్లో భారతదేశాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి ప్రాథమిక బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. కుల, మత విభేదాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాలు ఏకమై, అంబేద్కర్ నిర్దేశించిన మార్గంలో పయనించాలని ఆయన ఆకాంక్షించారు. ఇలాంటి ఐక్యత ర్యాలీలు సామాజిక చైతన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. కదలివచ్చిన ప్రజా, సామాజిక సంఘాలు ఈ కార్యక్రమంలో కేవలం విద్యార్థులే కాకుండా,వివిధ ప్రజా సంఘాల నేతలు, కుల సామాజిక సంఘాల ప్రతినిధులు మరియు విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ పొడవునా "జై భీమ్", "అంబేద్కర్ అమర్ రహే" అనే నినాదాలతో పరిసరాలు మారుమోగాయి. ఈ ర్యాలీలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రతినిధులు అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవ, టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొండా ఎల్లయ్య, ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గూగులోతు భీమా నాయక్,మా అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేందర్, ఏబిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుర్తి సుధాకర్, పొన్నాల యుగంధర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు బోడా లక్ష్మణ్ నాయక్, రాంజీ నాయక్,అంబేద్కర్ సంఘం నిరుడు సామెల్, తప్పెట్ల వీరన్న, మంగళంపల్లి రాజ్ కుమార్,యనమల కిరణ్, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయి కుమార్, కోశాధికారి గూగులోతు సూర్య ప్రకాష్, శ్రీకాంత్ పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ, సామాజిక సమానత్వం కోసం నిరంతరం పోరాడాలని ఈ సందర్భంగా నేతలు ప్రతిజ్ఞ చేశారు.

# నాగసన్పల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## నివాళులర్పించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పాపయ్య

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మెదక్, ఏప్రిల్ 14 : మెదక్ జిల్లా, పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సన్‌పల్లి గ్రామంలో మంగళవారం రోజు భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఏ ఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పాపయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆయన చిత్ర వటానికి పూల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవమానాలను ధిక్కరించి అణగారిన వర్గాల ప్రజల కోసం అంటరానితనానికి వ్యతిరేకంగా కులనిర్మూలనకై అగ్రవర్ణ భావజాలంపై ఎక్కుపెట్టిన బాణం వలే అక్షరాలపై పట్టును సాధించి దేశమే గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ దేశంలో కుల వ్యవస్థ మధ్య నలిగిపోతున్న పీడిత ప్రజలకు ఒక ధృవతారే అంబేద్కర్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)





ములుగు జిల్లా ఏప్రిల్ 14 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల కృషికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తెలిపారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద ఉన్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బస్ స్టాండ్ కూడలి అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ సమావేశ మందిరం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై సభాస్థలి సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల ఘటించి,జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు,రాజ్యాంగ నిర్మాణానికి చేసిన కృషి మరువలేనివని, అంబేద్కర్ ఘన కీర్తి ప్రపంచ నలుమూలల వ్యాప్తి చెందడంతో పాటు ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. జ్ఞానం లేని పోరాటం దిశ లేని ప్రయాణం వంటిదని అంబేద్కర్ విశ్వసించేవారని వారి బాటలోనే యువత జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ,వైస్ చైర్మన్ ఆసియా షహీన్ రియాజ్ మీర్జా,ఆర్డీవో వెంకటేష్,డీఎస్పీ కిషోర్,ఉత్సవ కమిటీ అధ్యక్షుడు,కార్యవర్గ సభ్యులు,ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 14 : డా బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి జిల్లా డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్‌లు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. చరిత్ర పూటల్లో శాశ్వత విజేత అంబేద్కర్ అని,అణగారిన వర్గాల ప్రజల కోసం అంటరానితనానికి వ్యతిరేకంగా కూలనిర్మూలనకై మూతికి ముంత నడుముకి తాటాకు కట్టి ఏలన చేసిన అగ్రవర్ణ భావజాలంపై ఎక్కుపెట్టిన బాణం వలే అక్షరాలపై పట్టును సాధించి దేశమే గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సంఘ సంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నేడు జరుపుకోవడం చాలా సంతోషం అని ఆన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,వివిధ సంఘాల నాయకులు,అంబేద్కర్ విధేయులు పాత్రికేయ మిత్రులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

- చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం... రాజ్యాంగంతో సమాన హక్కులు కల్పించిన మహనీయుడు





(ప్రజాలక్ష్యం ప్రతినిధి)


సూర్యాపేట, ఏప్రిల్ 14: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగాన్ని నిర్మించి సమాజంలో మార్పు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని నిరూపించిన అంబేద్కర్‌కు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభా వేదికపై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ తన విద్యాభ్యాస కాలంలో కుల వివక్షతను ఎదుర్కొని, సమాజంలో సమానత్వం కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమం, సమాన హక్కుల సాధన లక్ష్యంగా రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ సేవలను కొనియాడారు. ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించి న్యాయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో విశేష కృషి చేశారని తెలిపారు. రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, మానవ హక్కులు కల్పించబడినట్లు పేర్కొంటూ, సామాజిక, ఆర్థిక సమానత్వం సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య, ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం సూర్యాపేట జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాన్ని చేపట్టిందని, తొండ, చిలుకూరు, గడ్డిపల్లి ప్రాంతాల్లో ఒక్కో పాఠశాలకు రూ.200 కోట్ల వ్యయంతో నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి, మహానీయుడు అని కొనియాడారు.

రాజ్యాంగం ద్వారానే తాను ఈ స్థానంలో ఉన్నానని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాలతో పాటు మహిళలకు కూడా అనేక హక్కులు కల్పించారని తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో విజేతలైన విద్యార్థులకు కలెక్టర్, ఎస్పీ బహుమతులు అందజేశారు. అనంతరం ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమంపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్డీవో జయప్రకాశ్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి కొల్లి లత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీఉద్దీన్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంవీఐ షేక్ జిలానీ నేతృత్వంలో కోదాడలో 'అరైవ్ అలైవ్' ప్రతిజ్ఞ

- అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి ఘన నివాళులు..
- రహదారి భద్రతపై అవగాహన

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



సూర్యాపేట, ఏప్రిల్ 14 : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కోదాడలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా రహదారి భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటారు వాహనాల ఇన్స్పెక్టర్ షేక్ జిలానీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం రెండో రోజు కొనసాగింది. ఎంవీఐ షేక్ జిలానీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రజలకు సూచనలు చేశారు. అతివేగం ప్రమాదాలకు దారితీస్తుందని వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మోటారు వాహనాల ఇన్స్పెక్టర్ చరణ్, ఎస్ఐలు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, దళిత నాయకులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రజల భద్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

# విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలు

## – ముఠా గుట్టురట్టుచేసిన పోలీసులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,ఏప్రిల్14 : విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలు చేస్తున్న ముఠా గుట్టురట్టు చేశారు . ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా విదేశీ ఉద్యోగాల ప్రచారం చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు కేటుగాళ్లు. ఎటువంటి అనుమతులు లేకుండా ఓవర్సీస్ కన్‌స్టలెన్సీలను నడుపుతూ గ్రీస్, రుమేనియా దేశాల్లో ఉద్యోగాల పేరుతో లక్షలు దండుకుంటున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ట్రివియల్ చాప్టర్ సంస్థకు చెందిన నిరుపమ, అరుణ్ రాజ్ లను జూబ్లీహిల్స్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. గ్రీస్, రొమేనియా ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి రూ.50 వేల నుంచి రూ4 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. బాధితులను నమ్మించేందుకు నకిలీ వర్క్ ఆథరైజేషన్ లెటర్ ఇస్తూ మోసం చేస్తున్నారు. లైసెన్స్ లేకుండానే ఓవర్సీస్ కన్‌స్టలెన్సీ నడుపుతున్న ఈ ముఠా.. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా విదేశీ ఉద్యోగాల ప్రచారం చేస్తూ నిరుద్యోగులను ఆకర్షిస్తున్నారు. ఈ కేసులో మరో 8మంది నిందితులకోసం గాలింపు చర్యలు చేపట్టారు పోలీసులు. ఇప్పటికే కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా ఈ ముఠాపై పలు కేసులు ఉన్నట్లు గుర్తించారు. విదేశాల్లో ఉద్యోగ ఆఫర్లు నకిలీవో, ఒరిజినల్ వో పోర్టల్‌లో ఏజెంట్ల వివరాలు చెక్ చేసుకోవాలని నిరుద్యోగులకు పోలీసులు సూచిస్తున్నారు.

# ప్రాణం తీసిన చెరువులో షికారు సరదా

## – ఈతరాక ఒక యువకుడు దుర్మరణం

యాదాద్రి,ఏప్రిల్14 : యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని గౌస్ కొండ గ్రామ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. సరదాగా షికారుకు వెళ్లిన యువకుల బృందంలో ఒకరు నీటిలో మునిగి గల్లంతయ్యారు. స్థానిక సమాచారం ప్రకారం.. ఆరుగురు యువకులు కలిసి గౌస్ కొండ గ్రామ సమీపంలోని చెరువు సమీపంలో సరదాగా గడపాలని నిర్ణయించుకున్నారు.

# జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌కు చెక్

## - ఇకనుంచి భారీగా జరిమానా విధింపు
## - నేటినుంచే అమల్లోకి వచ్చిన నిబంధన

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

న్యూఢిల్లీ,ఏప్రిల్14 : జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు చెక్ పెట్టేందుకు కేంద్రం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు విధించే జరిమానాలను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సవరించింది. కొత్త నిబంధనలు ఏప్రిల్ 15 నుంచి అంటే నేటినుంచే అమల్లోకి వస్తాయి. దీని ప్రకారం.. వాహనానికి అనుమతించిన బరువు కంటే అదనంగా ఉన్న భారాన్ని బట్టి జరిమానా వసూలు చేస్తారు. ఈ మేరకు నేషనల్ హైవేస్ ఫీ ఫోర్త్ అమెండ్‌మెంట్ రూల్స్, 2026ని మోర్త్ నోట్గి÷ చేసింది. 10 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు ఎటువంటి జరిమానా విధించరు. 10 నుంచి 40 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు సాధారణ టోల్ రుసుము కంటే 2 రెట్లు అధికంగా రుసుము వసూలు చేస్తారు. 40 శాతం కంటే ఎక్కువ ఓవర్‌లోడ్‌తో వెళితే సాధారణ టోల్ రుసుము కంటే 4 రెట్లు అధికంగా విధిస్తారు. ఓవర్‌లోడ్‌కు విధించే జరిమానాను ఫాస్టాగ్ ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. టోల్‌ఎ÷–లాజా వద్ద బరువు కొలిచే ఏర్పాటు లేకపోతే ఎలాంటి రుసుములూ ఉండవు. రహదారుల భద్రతను పెంపొందించడం, రహదారి మౌలిక సదుపాయాలను రక్షించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

# ఎయిర్‌పోర్టుల నిర్మాణంలో తెలంగాణకు అన్యాయం

## – పలుమార్లు కోరినా పట్టించుకోని కేంద్రప్రభుత్వం
## – పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పెద్దపల్లి,ఏప్రిల్14 : తెలంగాణకు కేంద్రం ఎలాంటి నిధులు మంజూరు చేయాడంలేదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. కొత్త విమానాశ్రయాల గురించి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని.. ఈ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 9 విమానాశ్రయాలు ఉండగా తెలంగాణకు కేవలం ఒకటే విమానాశ్రయం ఉందని.. అయినా కేంద్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. మంగళవారం మంథని పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి, శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి తెలంగాణకు ఎన్ని నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు రావలసిన నిధుల పట్ల కేంద్ర మంత్రులు ప్రశ్నించడం లేదన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రులు అమరావతి అభివృద్ధికి నిధులు కేటాయించాలని పార్లమెంట్‌లో మాట్లాడుతున్నారే తప్ప తెలంగాణ గురించి మాట్లాడడం లేదని ఆరోపించారు. రామగుండంలో సింగరేణి కార్మికుల కోసం ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయడం లేదని ఆరోపించారు. దీనిపై పార్లమెంట్లో గళం విప్పుతామని తెలిపారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్లు పెంచడం కొరకు పోరాటం చేస్తామని తెలిపారు. కొన్ని రోజులుగా విద్యుత్ కార్మికులు చేస్తున్న సమ్మె గురించి సీఎం రేవంత్ కి వివరించి.. వారి సమస్యలు నెరవేరే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పోలీస్ వాహనం ఢీకొని ఎఎస్ఐ మృతి

మొదటిపేజీ తరువాయి

తావిస్తోంది. పోలీస్ వాహనం నడిపిన డ్రైవర్, హోమ్ గార్డ్ రామారావు ఘటన తర్వాత పరారయ్యాడు. దీంతో బాధిత కుటుంబసభ్యులు ప్రమాదంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గోవింద్‌పై హోమ్ గార్డు కక్ష పెంచుకుని వాహనంతో ఢీకొట్టి హత్య చేశాడని ఆరోపిస్తున్నారు. ఏఎస్ఐ మృతిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

## ప్రధాని మోడీతో ట్రంప్ ఫోన్ సంభాషణ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

న్యూఢిల్లీ,ఏప్రిల్14 :పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రరూపం దాల్చిన వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. దాదాపు 40 నిమిషాల పాటు వీరు సంభాషించినట్లు సమాచారం. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్–అమెరికాల మధ్య ద్వైపాక్షిక సహకారం, హర్మూజ్ జలసంధిని తెరవడంపై ప్రధానంగా చర్చించినట్లు ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. అమెరికా–ఇరాన్‌ల మధ్య శాంతి చర్చలు విఫలమైన వేళ అగ్రనేతల సంభాషణ ప్రాధాన్యం సంతరించుకుంది. మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన గణనీయ పురోగతిని సమీక్షించాం. అన్ని రంగాల్లో సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. పశ్చిమాసియాలో పరిస్థితులపైనా చర్చించాం. హర్మూజ్‌ను తెరవడం, సురక్షితంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ పరిణామాలపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పందించారు. ఇద్దరి నేతల మధ్య సంభాషణ సానుకూలంగా సాగిందన్నారు. పశ్చిమాసియా లో నెలకొన్న పరిణామాలను ప్రధాని మోదీకి ట్రంప్ వివరించారని తెలిపారు.

# వచ్చే ఏడాది హరిద్వార్‌లో కుంభమేళా

## వెల్లడించిన ప్రధాని మోడీ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

న్యూఢిల్లీ,ఏప్రిల్14 : వచ్చే ఏడాది ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో కుంభమేళా నిర్వహించనున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. కుంభమేళా నిర్వహణకు వీలుగా 'దేవ్‌భూమి'ని శుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని..పుణ్యస్థలాల్లో ప్రజలు కూడా పరిశుభ్రతను పాటించాలని సూచించారు. భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలు ప్రతిబింబించేలా కుంభమేళాను పరిశుభ్రంగా, వైభవంగా జరుపుకొందామన్నారు. దేశవ్యాప్తంగా భక్తులు ఆసక్తిగా ఎదురు చూసే మినీ చార్‌ధామ్ యాత్ర కూడా మరికొన్ని నెలల్లో ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్రంలో భక్తుల రాకతో స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా పెరిగాయన్నారు. దిల్లీ–దెహ్రాదూన్ ఎకనమిక్ కారిడార్‌ను ప్రారంభించిన అనంతరం మోదీ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల వృద్ధిపై దృష్టిపెట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రారంభించిన 213 కిలోమీటర్ల హై–స్పీడ్, యాక్సెస్–కంట్రోల్డ్ హైవే దిల్లీ– దెహ్రాదూన్ మధ్య ప్రయాణ సమయాన్ని ఆరు గంటల నుంచి రెండున్నర గంటలకు తగ్గిస్తుందన్నారు. కొత్త ప్రాజెక్ట్ వల్ల ఈ ప్రాంత ఆర్థిక స్వరూపం పూర్తిగా మారిపోతుందని.. రోడ్లు, జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, రైల్వేలు, విమాన, జలమార్గాలు కలిసి దేశ భవిష్యత్ మార్గాన్ని నిర్దేశిస్తాయన్నారు.

# చిక్కడపల్లి దేవస్తానం ఇవో సస్పెన్షన్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,ఏప్రిల్14 : హైదరాబాద్ నగరంలోని చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఈవో కే.రామాంజనేయులును దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు సస్పెండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో అవకతవకలు గుర్తించిన కమిషనర్ ఈవోను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దాతలు ఇచ్చిన బంగారు, వెండి ఆభరణాలపై సరైన లెక్కలు లేవని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. స్వామివారికి సంబంధించి 2.30 కిలోల వెండి కిరీటానికి రసీదు ఇవ్వకపోవడం, కంసాలికి ఇచ్చిన కిరీటం 4 ఏళ్లుగా తిరిగి రాకపోవడంపై ప్రశ్నించిన భక్తుడికి ఈవో నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు వెల్లడించారు.అంతే కాకుండా..పులిహోర, లడ్డూ ప్రసాదం తక్కువ పరిమాణంలో ఇవ్వడం, ఆలయ అ÷–దదె ఆదాయంపై లెక్కల నిర్వహణ లేకపోవడంతో చర్యలు తీసుకున్నట్లు తెలిపారు అధికారులు. ఈవో రామాంజనేయులును సస్పెండ్ చేసిన కమిషనర్ అవకతవకలపై సమగ్ర విచారణ జరుపుతామని తెలిపారు.

# ఇంకా అజ్ఞాతంలో కేవలం నలుగురు మావోయిస్టులు

మొదటిపేజీ తరువాయి

మావోయిస్టులకు పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే. మరోవైపు సోమవారం కాంకేర్ జిల్లాలో భద్రతా బలగాల కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎల్‌ఓసీ కమాండర్ రూపీ రెడ్డి అలియాస్ రంగబోయిన భాగ్య (46) మరణించారు. సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం ఆమె స్వస్థలం. రెండు దశాబ్దాలుగా ఆమె అజ్ఞాతంలో ఉంటున్నారు.

మూడు రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్‌గా రూపీ రెడ్డి ఉన్నారు. ఆమెపై రూ. 5 లక్షల రివార్డు ఉంది. ఆమె మృతదేహానికి ఇప్పటికే పోస్ట్‌మార్టం పూర్తయింది. మంగళవారం సాయంత్రం ఈ మృతదేహం ఆమె స్వగ్రామానికి చేరుకోనుంది. బుధవారం రూపీ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# సమ్మె యోచన విరమించండి

మొదటిపేజీ తరువాయి

సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ డిమాండ్ల నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళు న్నట్లు ఆర్టీసీ జేఏసీ సోమవారం ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆర్టీసీ సంస్థ నుంచి అధికారులు రాలేదని స్పష్టం చేశారు. అయితే ఆర్టీసీ యాజమాన్యం నుంచి లేఖ మాత్రం వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిధిలో ఉన్నాయని ఈ సందర్భంగా యాజమాన్యం స్పష్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాలకు ఎన్నికలు సహా మరో 30 డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పైవిధంగా స్పందించారు.

# అక్రమ గ్రానైట్ దందాపై కొరడా

మొదటిపేజీ తరువాయి

పోలీస్ స్టేషన్ పరిధిలోన పలు గ్రానైట్ తరలిస్తున్న లారీలను ఆపి చెక్ చేశారు పోలీసులు. ఎటువంటి అనుమతులు లేకుండా గ్రానైట్ బ్లాక్ దందా చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు.. వారంరోజుల్లో 20 వాహనాలను సీజ్ చేశారు. వాహనాల ఓవర్ లోడ్, అనుమతులు లేకుండా రవాణా, జీఎస్టీ చెల్లించని స్వాధీనం చేసుకున్నారు. వాహనాలు సీజ్ చేయడంతో పోలీస్ స్టేషన్ కు క్యూకట్టారు గ్రానైన్ వ్యాపారులు. అక్రమంగా జరుగుతున్న గ్రానైట్ రవాణాపై మైనింగ శాఖ చూసి చూడనట్టు వ్యవహరిస్తోందని ఆరోపణలు వస్తున్న క్రమంలో కరీంనగర్ ట్రైనీ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. విదేశాలకు ఎగుమతి చేస్తున్న గ్రానైట్ పై నిఘా పెట్టారు.

# అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

మొదటిపేజీ తరువాయి

విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷–లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేద్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేద్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేద్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

మొదటిపేజీ తరువాయి

అంబేద్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేద్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేద్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను దమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేద్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేద్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదని అన్నారు.

# దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్



మొదటిపేజీ తరువాయి

బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

మొదటిపేజీ తరువాయి

పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేద్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

మొదటిపేజీ తరువాయి

అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహూల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

ప్రజాలక్ష్యం

బుధవారం 15 ఏప్రిల్, 2026







# రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు

## - అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
## - మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల ద్వారా ఆర్థిక సాధికారత
## - యువతకు ఉపయోగపడే విధంగా స్టడీ సర్కిల్, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు
## - రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పెద్దపల్లి, ఏప్రిల్ 14 : రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలశాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత భారతదేశానికి రాజ్యాంగం రచించడంలో డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. కుల మతాలకతీతంగా ప్రపంచమే కొనియాడే విధంగా భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని మంత్రి తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తిని ముందుకు తీసుకు వెళ్లే విధంగా మనమంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్, కమ్యూనిటీ హాల్ తో ఒక హబ్ తయారు చేద్దామని, ఈ నిర్మాణాలకు సంబంధించి అవసరమైన నిధులు తప్పనిసరిగా ప్రభుత్వం తరఫున మంజూరు చేస్తామని, ఈ నాలెడ్జ్ సెంటర్ వల్ల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతీ యువకులకు చాలా ఉపయోగం ఉంటుందని అన్నారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తామని మంత్రి తెలిపారు. సెంటర్ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియ ప్రారంభించాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 నుంచి 30 కోట్ల రూపాయల వరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద అందించామని మంత్రి తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో తమ నాయకుడు రాహుల్ గాంధీ నిత్యం పనిచేస్తున్నారని, ఆయన ఆదేశాల మేరకు తాము నిరంతరం పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాబోయే తరాలకు అంబేద్కర్ స్ఫూర్తి అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి వర్గానికి తమ హక్కులు తెలియజేసే స్వాతంత్రాన్ని అందించిన రాజ్యాంగం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించారని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టామని అన్నారు. దళిత వర్గాల అభ్యున్నతి కోసం గతంలో ఎస్సీ సబ్ ప్లాన్ తీసుకొని వచ్చామని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుంచి ఎస్సీ సబ్ ప్లాన్ గైడ్ లైన్స్ యథా విధంగా అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశానికి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అతి గొప్ప ప్రజాస్వామ్య రూపంతో అతి పెద్ద రాజ్యాంగాన్ని బిఆర్ అంబేద్కర్ తీర్చిదిద్దారని తెలిపారు. కుల మతాలకు అతీతంగా అందరూ గౌరవించాల్సిన వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కు రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయాలని, దానికి సంబంధించిన ప్రకటన చేయాలని ప్రభుత్వ విప్ మంత్రిని కోరారు. ప్రకటన చేయడంతో పాటు మరో 15 రోజులలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐలాండ్ మాదిరిగా కోటి రూపాయలతో అభివృద్ధి చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిందని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు, నిధులను అందిస్తుందని, ఎస్సీ, ఎస్టీ కులాలవారినిఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను కొనసాగిస్తూ, ఆ దిశగా అభివృద్ధి వైపు అడుగులు వేయాలని, ప్రభుత్వం ఇస్తున్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, డిసిపి రాంరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అధికారి ఎం.రవీందర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలి

## - భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ - సమానత్వానికి పునాది భారత రాజ్యాంగం
## - భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)






భద్రాద్రి-కొత్తగూడెం, ఏప్రిల్ 14 : అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ పెరకవిన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ ప్రధాన కూడలిలో మంగళవారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజులు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజలు స్వయంగా పరిపాలించుకునే విధంగా రాజ్యాంగం అవసరమైందని, దేశ వ్యాప్తంగా అనేక మంది మేధావులలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమే ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించగల వ్యక్తిగా గుర్తించబడినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చేసిన కృషి అపూర్వమని, విద్య, ఆర్థిక, నీటిపారుదల తదితర రంగాలలో ఆయన చూపిన దూరదృష్టి దేశాభివృద్ధికి పునాది అయిందన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని, “ఒక వ్యక్తి -- ఒక ఓటు” అనే సూత్రాన్ని స్థిరపరిచిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా సమానత్వ భావనను నెలకొల్పిన ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, విభిన్న కులాలు, మతాలు, భాషలు, సంస్కృతులు కలిగిన దేశం అయినప్పటికీ భారతదేశం ఐక్యంగా నిలబడటానికి ప్రధాన కారణం రాజ్యాంగమని అన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారత రాజ్యాంగం చాలా తక్కువ సవరణలతోనే సమర్థవంతంగా కొనసాగుతుండటం అంబేద్కర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు. సమాజంలో మానవతా విలువలకు ప్రాధాన్యం ఇస్తూ, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సమానంగా జీవించేలా కృషి చేయాలని, అంబేద్కర్ స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ జడ్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు మద్దెల శివకుమార్, సబ్బారపు మధుసూదన్ రావు, పీక కృష్ణ, కుసపాటి శ్రీనివాస్, కోలపూరి ధర్మరాజు, సలింగటి శ్రీనివాస్, కమిటీ కో-కన్వీనర్లు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలే దేశ ప్రగతికి మార్గదర్శకం: బీజేపీ నేతలు

## కొత్తగూడెంలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)




భద్రాద్రి-కొత్తగూడెం, ఏప్రిల్ 14 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మహిళా సాధికారత కోసం తీసుకుంటున్న నిర్ణయాలు దేశానికి రక్షణ కవచంలా నిలుస్తున్నాయని సీనియర్ న్యాయవాది, బీజేపీ రాష్ట్ర నాయకులు జీవీకే మనోహర్, జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం బీజేపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసిన మహనీయుడని కొనియాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఎదగడానికి ఆయన దూరదృష్టి కీలకమైందన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, మానవ హక్కులు లభించాయని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు రాజ్యాంగ పరిరక్షణ కల్పించిన మహోన్నత నాయకుడు అంబేద్కర్ అని, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా మహిళల హక్కుల కోసం హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టి, దాని ఆమోదం కోసం తన పదవికే రాజీనామా చేసిన త్యాగమూర్తి అని వివరించారు. చట్టసభల్లో మహిళలకు గౌరవప్రదమైన స్థానం కల్పించేందుకు 33 శాతం రిజర్వేషన్లు అవసరమని పేర్కొంటూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2023 సెప్టెంబర్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం చారిత్రాత్మకమని అన్నారు. ఈ రిజర్వేషన్ల అమలు దేశ అభివృద్ధికి కీలకమని, మహిళా సాధికారతకు ఇది పెద్ద మద్దతు అవుతుందని వివరించారు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో పార్లమెంట్‌లో ఈ అంశంపై కీలక చర్చలు జరగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బలగం శ్రీధర్, దురుశెట్టి కుమార్, ఇస్లావత్ బాలకిషోర్, జల్లరపు శ్రీను, రాకేష్, రామారావు, నవీన్, రవీందర్, చిన్ని, కళ్యాణ్, పెద్దిరాజు, మహిళా నాయకురాలు సముద్రాల గాయత్రి తదితరులు, పార్టీ కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

## కొత్తగూడెం మేయర్ గణేష్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)




భద్రాద్రి-కొత్తగూడెం, ఏప్రిల్ 14 : ఉద్యోగుల బాగోగులు, సమస్యలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. పీఆర్టీయూ టీజీ ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో మంగళవారం నిర్వహించిన నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించి ఆయన ప్రసంగిస్తూ ప్రభుత్వం లో భాగంగా ఉండి రాష్ట్ర అభివృద్ధి లో భాగస్వామ్యం అయిన ఉపాధ్యాయ ఉద్యోగుల ఇబ్బందులను గుర్తించి పరిష్కరించలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని అన్నారు. తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఐక్య పోరాట ఉద్యమాలే సమస్యల పరిష్కారానికి మార్గం- సాబీర్ పాషా, సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి. ప్రజా సమస్యలు అయినా, ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అయినా ఐక్య పోరాట ఉద్యమాలే సమస్యల పరిష్కారానికి మార్గం అని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. పీఆర్టీయూ టీజీ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండురోజుల దీక్ష శిబిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాల నుండి ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నోచుకోక పోవడం శోచనీయం అని అన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు చేపట్టిన ఉద్యమం చరిత్ర ను మలుపు తిప్పింది అని అటువంటి వారి సమస్యలు పరిష్కరించటానికి ప్రభుత్వం కాలయాపన చేయటం సరికాదన్నారు. సిపిఐ పార్టీ మీ సమస్యల పరిష్కారానికి మీతో ఈ విధమైన పోరాటం చేయటానికి సిద్ధంగా ఉన్నామని సహకరిస్తామని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఈ జె ఆర్ వెస్లీ, కోటేశ్వర రావు, రిటైర్ పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సూరినేని శ్రీనివాసరావు, విద్యానగర్ సర్పంచ్ శాంతి శ్రీ, ప్రసాద్, ఉప సర్పంచ్ మురళి, ఏఐటీయూసీ సెక్రటరీ వంగా వెంకట్, కొత్తగూడెం సిపిఐ సెక్రటరీ జమలయ్య, ఇమంది ఉదయకుమార్ , ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు లాల్ మొహమ్మద్ ఈ సందర్భంగా పలువురు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.

# అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహానుభావుడు

## - జయశంకర్-భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్
## - ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్-భూపాలపల్లి, ఏప్రిల్ 14: అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహానుభావుడని జయశంకర్-భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, అంబేద్కర్ ప్రతిభావంతమైన న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా గొప్ప సంఘ సంస్కర్తగా సేవలందించారని తెలిపారు. ముఖ్యంగా సమాజంలో ఉన్న అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తిగా కొనియాడారు. స్వతంత్ర భారతదేశపు తొలి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగ శిల్పిగా అంబేద్కర్ గారి సేవలు అమూల్యమని ఎస్పీ తెలిపారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి అపారమని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను సమాజంలో స్థాపించడంలో ఆయన పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నేటి యువత అంబేద్కర్ ఆశయాలను లోతుగా అర్థం చేసుకుని వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యత వంటి విలువలను జీవితంలో అనుసరించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలంటే అంబేద్కర్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, ఆర్ఐ రత్నం, ఆర్ఎస్ఐ ఫిరోజ్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నిర్వహణ

## - కేటీపీపీ జెన్కో నుండి భూపాలపల్లి వరకు బైక్ ర్యాలీ.

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)





జయశంకర్-భూపాలపల్లి, ఏప్రిల్ 14: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించగా, భారీ బైక్ ర్యాలీతో ఆయన సిద్ధాంతాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. పీడిత ప్రజల విముక్తి ప్రదాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలను మంగళవారం బీసీ, ఎస్.సి., ఎస్టీ, జాక్, ధర్మ సమాజ్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీపీపీ జెన్కో నుండి భూపాలపల్లి అంబేద్కర్ విగ్రహం వరకు సుమారు 10 కిలోమీటర్ల మేర బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజల్లో చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీఎస్టీ జేఏసీ జిల్లా చైర్మన్ పైడిపల్లి రమేష్ మాట్లాడుతూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు ఏకమై భవిష్యత్తులో బహుజన రాజ్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలను సాకారం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లా కోఆర్డినేటర్ కొత్తూరి రవీందర్ మాట్లాడుతూ, దేశ సంపదలో 90 శాతం ప్రజలకు సముచిత వాటా దక్కేలా పోరాటం కొనసాగాలని అన్నారు. తెలంగాణలో డాక్టర్ విశారదన్ మహారాజ్ నాయకత్వంలో లక్ష కిలోమీటర్ల “మా భూమి రథయాత్ర” ద్వారా సామాజిక చైతన్యం పెంపొందించేందుకు కృషి జరుగుతోందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఐక్యత ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం జిల్లా ప్రజలకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాదండి దేవేందర్, కొండపర్తి ఇస్తారి, మంద రమేష్, చిట్యాల శ్రీనివాస్, పుల్ల అశోక్, కోరాల్ల శ్యామ్, పంగ మహేష్, చిర్ర శ్రీకాంత్, నద్దునూరి రాజ్‌కుమార్, మట్టెవాడ కుమార్, పర్లపెల్లి వంశీ, చిలుముల కృష్ణ, పుల్ల అనిల్, దాసారపు భాస్కర్, కనకం మల్లయ్య, రేణుకుంట్ల మహేష్, శీలపాక హరీష్, మందపల్లి హరీష్, మంతెన రాజబాబు, బెజ్జాల రాజశేఖర్, బోడెపాక సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాని కన్నీళ్లు తుడిచేదే ప్రజా ప్రభుత్వం

## ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



టేకులపల్లి, ఏప్రిల్ 14 : రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదవాని కన్నీళు తుడిచే ప్రక్రియలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదంటూ, ప్రభుత్వం పేదల పక్షాన ఉన్నదని భద్రాద్రి జిల్లా ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం నాడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన నిరుపేదలకు మెరుగైన వైద్యం నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు వైద్య ఖర్చుల భారం కాకుండా ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. 73 మంది లబ్ధిదారులకు 17 లక్షల 19 వేల రూపాయల చెక్కులను తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, మండల పార్టీ నాయకులు, ఆయా గ్రామ పంచాయతీ సర్పంచులు, యువజన నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మైనింగ్ స్టాఫ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ పాషా

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)




జయశంకర్-భూపాలపల్లి, ఏప్రిల్ 14:పెండింగ్‌లో ఉన్న మైనింగ్ స్టాఫ్ సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ పాషా డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమయానికి రావలసిన ప్రమోషన్లు నిలిచిపోవడం, ప్రమోషన్ పొందిన వారికి బేసిక్ ఫిక్సేషన్ చేయకపోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.సీనియర్ మైనింగ్ సర్దార్లుగా పని చేస్తున్నవారికి కాలపరిమితి పూర్తయినప్పటికీ ఓవర్‌మెన్ ప్రమోషన్లు ఇవ్వకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. అంతర్గతంగా ఎస్ ఎఫ్/ ఎంఎస్ తీసుకున్న ఉద్యోగులకు సీ గ్రేడ్ ప్రమోషన్లు ఇవ్వకపోవడం కూడా సరికాదని తెలిపారు. ఓపెన్ కాస్ట్ మైన్స్‌లో ఉన్న మైనింగ్ స్టాఫ్ ఖాళీలను తక్షణమే భర్తీ చేసి, అండర్‌గ్రౌండ్ మైన్స్‌లో తగిన సిబ్బందిని నియమించాలని యాజమాన్యాన్ని కోరారు. యాజమాన్యం ఇదే విధంగా కాలయాపన కొనసాగిస్తే, రాబోయే రోజుల్లో మైనింగ్ సిబ్బంది ఆందోళనలకు సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికులకు సూటబుల్ జాబ్స్ ఇవ్వాలని, కోల్ ఇండియా తరహాలో చార్జ్ అలవెన్స్ అమలు చేయాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, నూకల చంద్రమౌళి,సోతుకు ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

Printed, Published and Owned by **KORUKANTI MANIDEEP PATEL,** Printed at SRI BALAJI PRINTING PRESS, H.No. 4-4-/85, Thilak Road, Karimnagar, Telangana - 505001 and Published at H.No.2-6-242, Ist Floor, Bus stand to Wesly Church Road, Mukarampura, Karimnagar, Karimnagar (Dist.), Telangana-505001, Editor: **GOLI SAMMI REDDY.** RNI.No.TELTEL/2010/35941. Cell: 9394322782, email: prajalakshyam@gmail.com